జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 15 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 220 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

సంపన్నులను కలవర పెడుతున్న ధరలు

లక్షా 30వేలు దాటేసిన తులం బంగారం ధర

హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి): సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని

మిగతా1 2లో..

## శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సు రద్దు

తగ్గు మందు మరణాలతో తమిళనాడు నిర్ణయం

చెన్నై,అక్టోబర్14(ప్రజాజ్యోతి): శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సును తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ శాఖ రద్దు చేసింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ

మిగతా 2లో..

# 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం

## కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా జివో ఇచ్చింది



- హైకోర్టు జీవోను కొట్టేయడం బాధాకరం
- సుప్రీంలో గట్టిగా వాదనలు వినిపంచేందుకు సిద్ధం
- అభిషేక్ మను సంఘ్వితో చర్చించామన్న పిసిసి చీఫ్
- సుప్రీంలో అనుకూల తీర్పు రావచ్చు
- హైకోర్టు తీర్పు తమకు నిరాశ కలిగించింది
- ఎస్ఎల్‌పి విచారణ రేపు వచ్చే ఛాన్స్
- మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

న్యూఢిల్లీ,అక్టోబర్14(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరపున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే

మిగతా 2లో..

## అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

### ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

### తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ

న్యూఢిల్లీ,అక్టోబరు14(ప్రజాజ్యోతి): తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు

మిగతా 12లో..

## తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు

### కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబర్14(ప్రజాజ్యోతి): తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

మిగతా 12లో..

## మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిందే

- ఆంగ్లంలో మాత్రమే నిర్వహించమేంటి?
- నిబంధనల ఉల్లంఘనే అవుతుంది
- క్రాఫ్ట్ టీచర్ల నియామకంపై సుప్రీం తీర్పు



న్యూఢిల్లీ,అక్టోబర్14(ప్రజాజ్యోతి): తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు క్రాఫ్ట్ టీచర్ల నియామకం కోసం 2023లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మళ్లీ పోటీ పరీక్ష నిర్వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2023 ఏప్రిల్ 5న జారీ చేసిన నోటిఫికేషన్ నెం.07/2023లో పోటీ పరీక్షను తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహిస్తామని పేర్కొని, ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తప్పు బట్టింది. అది నిబంధనల ఉల్లంఘన కిందికే వస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో

మిగతా 12లో..

## మాగంటి సునీతకు బీఫామ్ అందించిన కేసీఆర్



హైదరాబాద్,అక్టోబరు14(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.



## పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

### ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు

### పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ

చండీఘడ్,అక్టోబర్14(ప్రజాజ్యోతి): హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు.

మిగతా 2లో..

## హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

### చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ

చండీఘడ్,అక్టోబర్14(ప్రజాజ్యోతి): హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే...

మిగతా 12లో..

## కదులుతున్న బస్సులో మంటలు

### ప్రయాణికుల్లో 15మంది సజీవ దహనం



జైసల్మేర్,అక్టోబర్14(ప్రజాజ్యోతి): రాజస్థాన్‌లోని జైసల్మేర్ లో మంగళవారంనాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. థైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదులుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని అర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి. ఈ ప్రమాదంలో

మిగతా 12లో..

## మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ

### గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయిన మల్లోజుల

### పార్టీ అనుసరిస్తున్న తీరుపై కొంతకాలంగా అసంతృప్తి



ముంబై,అక్టోబర్14(ప్రజాజ్యోతి): మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన పోలీసులకు లొంగిపోయారు. కొద్దిరోజుల కిందట తన సోదరుడు మల్లోజుల కోటేశ్వర రావుకు కిషన్‌జీ పేరుతో వేణుగోపాల్‌రావు ఒక లేఖ రాశారు. అందులో మావోయిస్టు పార్టీ విధానాలపై వేణుగోపాల్‌రావు కొంతకాలంగా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదంటూ మావోయిస్టు పార్టీకి ఆయన రాసిన మరో లేఖ కలకలం రేపింది. దాని తర్వాత ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. అనివార్య కారణాలతో

మిగతా 2లో..

## నీటిపారుదల శాఖలో కుదుపు

### 106మంది ఇంజనీర్ల తక్షణ బదిలీ

హైదరాబాద్, అక్టోబర్14(ప్రజాజ్యోతి): నీటిపారుదల శాఖలో అవినీతి అధికారుల వ్యవహారం కలకలం రేపుతున్న తరుణంలో ..హైదరాబాద్ సర్కిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా

మిగతా 12లో..

## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

### సీఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత

### ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్, అక్టోబరు14(ప్రజాజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన

మిగతా 12లో..

## 20,000 ఫేక్ ఓట్లు

### జూబ్లీహిల్స్ అవకవతకలు

### కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం

### చిరునామాలు లేకుండా నమోదయ్యాయి

### ప్రతి బూత్‌కు 50 ఫేక్ ఓట్లు ఉన్నాయి

- ఓటరు జాబితాపై కేటీఆర్ ప్రజెంటేషన్



హైదరాబాద్,అక్టోబరు14(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ లిస్టులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి ఫేక్ ఓటర్లను నమోదు చేసిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీ రామారావు ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రజెంటేషన్‌లో ఓటర్ లిస్టులోని అవకతవకలను పవర్‌పాయింట్ స్లైడ్‌లు, డాక్యుమెంట్లతో సహా వివరించారు. జూబ్లీహిల్స్‌లో సుమారు 20,000 డూప్లికేట్ మరియు ఫేక్ ఓట్లు

మిగతా 12లో..

# సంపాదకీయం

## మమతా బెనర్జీ బాధ్యతా రాహిత్యం

సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఎపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మాయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు.పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్లతనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

## పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగిం చారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు.

## మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ



మొదటిపేజీ తరువాయి..

పార్టీని వీడుతున్నానని.. ఇకపై పార్టీలో కొనసాగబోనని ప్రకటించారు. ఈ క్రమంలోనే 60 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. ఆయన రాసిన లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి. నిన్నటి పొరపాట్లను విశ్లేషించుకోవడం ద్వారా నేడు, రేపు వాటిని నివారించడం ఎలాగో మనం నేర్చుకుంటాం. తప్పుల నుంచి గుణపాఠాలు తీసుకోవడం రోగం రాకుండా టీకా తీసుకోవడం వంటిది. విప్లవోద్యమాన్ని కూడా అదే తీరుగా నడిపించగలుగుతాం. ఇది నల్లేరు మీద బండిలా సాగే పని ఎంతమాత్రం కాదు. తీవ్రమైన అధ్యయనం, ఓపికతో, త్యాగాలతో కూడిన విప్లవాచరణ' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీకి ఆయన 22 పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను ఈ నెల 6వ తేదీన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీలో తీవ్రమైన అంతర్గత సంక్షోభం ఉన్నదని, ఆయుధ పోరాటాలను తాతాలికంగా విరమించాలని ఆ లేఖలో కోరారు. దశాబ్దాల తరబడి తప్పుడు విధానాలే తీవ్రమైన నష్టాలకు కారణమని, 'సైన్యం తప్ప రహస్య పార్టీ లేదు' అని ఆయన ఖరాకండిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాతాలికంగా సాయుధ పోరాటాన్ని విరమించి, ప్రజల మధ్యకు బహిరంగంగా వెళ్లాలని ఆయన క్యాడర్‌ను కోరారు. పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించిన మౌలికమైన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి సైన్యంతో ఉ ంటే సాధ్యం కాదని వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'విప్లవపార్టీ లేకుండా విప్లవమే లేదు' అనే లెనిన్ సూత్రాన్ని విస్మరించడం వల్ల, మావోయిస్టులకు సైన్యం తప్ప రహస్య పార్టీ లేని స్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతమున్న ఏసీ, డీవీసీ వంటి పార్టీ కమిటీలన్నీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వెంట, సైనిక దుస్తులలో సాయుధులుగా ఉ ండటం బహిరంగ రహస్యమేనని అన్నారు. వీటిని శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీ నిర్మాణాలుగా పరిగణించలేమని, ఇదే బలహీనత శత్రువుకు పార్టీని నిర్మూలించేందుకు పూర్తి అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో దండకారణ్యం, బీహార్-జార్ఖండ్‌లలో బేస్ ఏరియాలను నిర్మించే కేంద్ర కర్తవ్యాన్ని చేపట్టడం రెండో వ్యూహాత్మక తప్పిదమని వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ బలాన్ని అతిగా అంచనా వేసి, శత్రువు బలాన్ని తకువ చేసి చూశామన్నారు. 2011 నుండే కిందిస్థాయి కామ్రేడ్స్ ఈ తప్పును సరిదిద్దుకోవాలని కోరినప్పటికీ, సీసీ పట్టించుకోలేదని అన్నారు. ఒక దశాబ్దం పాటు నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా అమరుల రక్తతర్పణం నుండి గుణపాఠాలను తీసుకుందామని పేర్కొన్నారు. రహస్య, చట్టబద్ధ పోరాటాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడంలో సెంట్రల్ కమిటీ పూర్తిగా విఫలమైందని ఇది మూడో తప్పిదమని వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. 2006 నూతన అటవీ చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే భూమి పట్టాలను 'బేస్ ఏరియాలు నిర్మిస్తున్నామనే ధీమాతో' వ్యతిరేకించాం. దండకారణ్యంలోని రైతులకు మన జనతన సరార్‌లే పట్టాలిస్తాయని చెప్పాం, కానీ ఆ పట్టాలకు వ్యవస్థలో గుర్తింపు లేదనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను విస్మరించామని తెలిపారు. ప్రజలు తమ జీవితావసరాల కోసం అనివార్యమైన ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్ని కూడా పార్టీ వ్యతిరేకించడం, ప్రజలు దొంగచాటుగా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి వాటిని పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేరొన్నారు. 'ఇప్పుడు మనకు సానుకూల మార్పు కావాలి. ఉ ద్యమాన్ని కాపాడుకోవడం, క్యాడర్‌ను రక్షించుకోవడం కావాలి. అనవసర త్యాగాలకు అంతం పలుకుదాం. నూతన పద్ధతులలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అంటూ మల్లోజుల తన లేఖను ముగించారు. తాను కేంద్ర కమిటీలో 28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు మల్లోజుల తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.

## 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం

మొదటిపేజీ తరువాయి..

అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42? రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ మంగళవారం భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరఫున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. పాత పద్ధతిలోనే ఎన్నికలు వెళ్లాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఎల్‌పీ గురువారం నాడు విచారణకు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని, ఇప్పుడు మాట మారుస్తున్నాయని అన్నారు. ఇదిలావుంటే బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్‌పీ పిటిషన్ వేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేవని ఎస్ఎల్‌పీలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందనీ పిటిషన్ లో పేర్కొంది. ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం తెలంగాణలో జరిగిందని.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33శాతం మంది బీసీలు ఉన్నారని తెలిపింది. రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తావించింది. ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి పంపిన బిల్లులకు మూడు నెలల్లోపు గవర్నర్ ,రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే వాటికి ఆమోదముద్ర వేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని.. ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలంటూ పిటిషన్ లో పేర్కొంది. న్యాయం తమవైపు ఉ ందని మహేశ్ గౌడ్ అన్నారు. సుప్రీంలో తప్పకుండా అనుకూల తీర్పు వస్తుందని అన్నారు.

## సునీత ఆర్టిఫియల్ గా ఏడుస్తున్నది

### మాగంటి సునీతపై మంత్రి పొన్నం ఎద్దేవా

### పొన్నం వ్యాఖ్యలను తప్పుబట్టిన బీఆర్ఎస్

### తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా?

### మాగంటి సునీతను అవమాన పరుస్తారా!

### మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్

### మాగంటి సునీతపై అనుచిత వ్యాఖ్యలు

### మహిళలకు పొన్నం, తుమ్మల క్షమాపణలు చెప్పాలి

### ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్

హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి): జుబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలు తమదైన శైలిలో దూసుకుని పోతున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి కాంట్రవర్సీగా మాట్లాడారు. జుబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటీ సునీత ఆర్టిఫియల్ గా ఏడుస్తున్నారని, ప్రతి సభలో ఏడవాలని బీఆర్ఎస్ నేతలు ట్రైనింగ్ ఇచ్చారని, సానుభూతితో గెలవాలని బీఆర్ఎస్ భావిస్తుందని ఎద్దేవా చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపన్న అమర్ రహే అంటుంటే, తన భర్త గోపినాథ్‌ను గుర్తు చేసుకొని మాగంటి సునీత ఏడుస్తుంటే డ్రామా అంటారా తుమ్మల నాగేశ్వరరావు? కమ్మ సామాజిక వర్గం ఓటు వేస్తే గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అంటారా? అని ప్రశ్నించారు. మాగంటి సునీతకు మంత్రుల వ్యాఖ్యలు తీవ్ర మనస్తాపం కలిగించాయని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల మాటలను తెలంగాణ ఆడబిడ్డలు గమనించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. యువకుడు..అలాగే, ప్రెస్ మీట్ సమయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మంత్రుల పక్కనే కూర్చున్నా, ఆడబిడ్డ అవమానింపబడుతుండగా మౌనంగా ఉన్నారని గౌడ్ విమర్శించారు. రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు పార్టీలకతీతంగా అందరం బాధ పడ్డామని, ఇప్పుడు మాగంటి సునీత తన భర్తను గుర్తుచేసుకొని ఏడుస్తుంటే దాన్ని డ్రామా అంటారా? ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాగంటి సునీత భావాలను దెబ్బతీసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మీరు చనిపోతే మీ భార్యలు ఏడవరా..?' అని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. వాళ్లు చనిపోతే వాళ్ల భార్యలు ఏడుస్తారో లేదో మంత్రులే చెప్పాలన్నారు. తెలంగాణ మహిళలకు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతోందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ మహిళా లోకాన్ని అవమానించే విధంగా, చిల్లరగా మాట్లాడారని తాతా మధు విమర్శించారు. ఇలాంటి నికృష్టమైన మంత్రులు తెలంగాణలో ఉండటం దురదృష్టకరమన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చనిపోతే అందరూ సానుభూతి చూపారని, కానీ ఇలా నీచంగా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. మేయర్ విజయలక్ష్మిని, విజయారెడ్డిని పక్కన పెట్టుకుని మాగంటి సునీతపై కామెంట్స్ చేశారని మధు మండిపడ్డారు. పాలేరు ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు.. రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సుచరితపై గెలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డలు, భర్తలు చనిపోయిన వారిని అవమానించే విధంగా మంత్రులు మాట్లాడారని ఆరోపించారు.

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

మొదటిపేజీ తరువాయి..

రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉ ంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే



జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉ ంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సు రద్దు

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్న ఆ కంపెనీ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు డ్రగ్స్ శాఖ వెల్లడించింది. కోల్డ్రిఫ్ దగ్గుమందులో ప్రాణాంతకమైన డైఇథలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 21 మంది చిన్నారుల మృతికి కారణమైన ఆ ప్రాణాంతక ఔషధం ఆ దగ్గుమందులో ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు సర్కారు 2011లో శ్రీసన్ ఫార్మసీ కంపెనీకి దగ్గుమందు తయారీకి లైసెన్సు జారీ చేసింది. 2016లో ఆ లైసెన్సుకు రెన్యూవల్ చేశారు. శ్రీసన్ కంపెనీ లైసెన్సు రద్దు చేసి, దాన్ని పూర్తిగా మూసివేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర డ్రగ్ తయారీ కంపెనీలపై తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు శ్రీసన్ ఫార్మసిట్యూకల్స్‌తో పాటు కొందరు డ్రగ్ అధికారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేపట్టింది. మధ్యప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ శాఖ అక్టోబర్ ఒకటో తేదీన తమిళనాడు అధికారులకు ఆ దగ్గుమందుపై అలర్ట్ జారీ చేసింది. కోల్డ్రిఫ్‌తో పాటు అయిదు రకాల ఉత్పత్తులను చెన్నై ల్యాబ్‌లో పరిశీలించారు. దగ్గు సిరప్‌లో ప్రాణాంతకమైన డీఈజీ ఉన్నట్లు గుర్తించారు. అక్టోబర్ 9వ తేదీన మధ్యప్రదేశ్ పోలీసులు కంపెనీ ఓనర్ రంగనాథన్‌ను అరెస్టు చేశారు. 2023లో సరైన రీతిలో తనిఖీలు నిర్వహించని ఇద్దరు తమిళనాడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను కూడా సస్పెండ్ చేశారు.

## మద్యం మత్తులో ఆటో నడిపి వ్యక్తి మరణానికి కారణమైన ఆటో డ్రైవర్‌కు ఒక సంవత్సరం జైలు శిక్ష

- రూ 7500 జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించిన జిల్లా ప్ర ధాన న్యాయమూర్తి కే.ప్రభాకర్ రావు
- 18 మంది సాక్షుల వాంగ్మూ లం



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంకు చెందిన నిందితుడు జక్కుల వార్ రీకేష్ గత సంవత్సరం ఏప్రిల్ ఆరవ తారీఖున ఆదిలాబాద్ నుండి జైనథ్ కు వెళ్తుండగా మార్గమధ్యలో తర్నం బ్రిడ్జి వద్ద మద్యం మత్తు లో అతివేగంగా అజాగ్రత్తగా ఆటో నడిపి ఆటో బోల్తా కొట్టించిన ఘటనలో బాధితుడు జైనథ్ మండలానికి చెందిన ఇప్ప భరత్ కుమార్ మృతి చెందగా అం దులో ఉన్న మిగతా ప్రయాణి కులకు గాయాలు అయినా యి. ఈ ఘటనలో జైనథ్ పోలీ స్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 55/ 24 తో యు/సెక్షన్ 304-%ıı%, 338, 181, 185 (ఎ), 196 ఎంవి యాక్ట్, కేసు నమోదు కాగా దీనిని జైనథ్ సిఐ డి సాయినా థ్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టు లో చార్జిషీటు దాఖలు చేశారు. ఈ ఘటనలో కారణమైన జైనథ్ కు చెందిన ఆటో డ్రైవర్ జక్కు ల వార్ రీకేష్ కు మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యా యమూర్తి కె ప్రభాకర్ రావు ఒక సంవత్సరం కఠిన కారాగా రశిక్షతో పాటు రూ 7500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో పిపి ఏ ఏ రహీం వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అధికారి ఎం ఎ జమీర్ 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారని కోర్టు లైసెన్ అధికారి ఏం గంగా సింగ్ తెలిపినారు. ఈ ఘటనలో నిం దితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి మృతి చెందిన తంగ్రె బాలాజీ

- కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సురేష్







**సిర్పూర్ (టి) అక్టోబర్ 14, ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని మాకిడి గ్రామానికి చెందిన తంగ్రే బాలాజీ కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి సిర్పూర్ (టి) ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం తంగ్రే బాలాజీ గత పది రోజుల నుండి మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఈరోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగి మృతి చెందారని ఎస్ఐ సురేష్ తెలిపారు. మృతి చెందిన తంగ్రే బాలాజీ కు భార్య ఇద్దరు పిల్లలు కలరు. కుటుంబ సభ్యుల రోధనతో వారి కుటుంబంలో విషాదఛాయ అమలుకున్నాయి కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబ పోషణ భారంగా మారి దిక్కుతోచని స్థితిలో భార్య పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం వారి కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయిందని మృతి చెందిన బాలాజీ భార్య రేఖ రోదిస్తూ తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.

## అంబులెన్స్‌లో ప్రసవం



**జన్నారం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం సోముగూడెం గ్రామానికి చెందిన భారతి అనే మహిళ అంబులెన్స్ లో ప్రసవించినట్లు 108 సిబ్బంది ఈఎంటి రమేష్ పైలట్ గంగాధర్ లు తెలిపారు. సోముగూడెం గ్రామానికి చెందిన భారతి అనే మహిళ పురిటి నొప్పులు రావడంతో మొదట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా, పురిటి నొప్పులు ఎక్కువ అవడంతో అంబులెన్స్‌లో సి. హెచ్.సి లక్షెటిపేటకి తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లోనే పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చినట్లు తెలిపారు. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగానే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా108 సిబ్బందిని అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్‌కు ఘన నివాళ్లు



**వాంకిడి, అక్టోబర్14(ప్రజాజ్యోతి) :** మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన జేత్వాన్ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘన నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వాంకిడి మండలం చేసిన సేవలను కొనియాడారు. కార్మిక కుటుంబం నుండి వచ్చిన దళిత నేత గుండా మల్లేష్ అంచెలు అంచెలుగా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి అనేక మందికి ఆదర్శంగా నిలిచారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ , ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రేలు అన్నారు. 1983లో జరిగిన ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజగ వర్గం నుండి సీపీఐ పార్టీ అభ్యర్థిగా గెలిచారని, అనంతరం 1985,1994 ఎన్నికల్లో వరసగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన ప్రజల మనసు గెలిచిన నాయకుడిగా పేరు తెచ్చుకొన్న నాయకుడని అన్నారు. 12వ శాసన సభలో 2009 బెల్లంపల్లి నుండి గెలిచిన ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జయరాం, ఉప్రే ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే,బీఎస్పీ మండల అధ్యక్షులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, చునార్కర్ విఠల్,భీమ్ రావు,సిద్ధార్థ యువజన సంఘం నాయకులు దుర్గం దీపక్, కొయ్యల మహేష్ ,దుర్గం మనోజ్, నూతన్, ముంజం అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా విద్యా బోధన

కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రైవేటు బదులకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. విద్యార్థులు యూనిఫార్ములు, నోటుబుక్లు, పాఠ్యపుస్తకాలు అందుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్‌పై సమీక్ష చేశారు. సామాన్య శాస్త్ర పాఠానికి సంబంధించిన పటాలను బోర్డుపై గీయించి, విద్యార్థుల అవగాహన స్థాయిని అంచనా వేశారు.

బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. పరీక్షలపై భయపడకుండా స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.

పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను సాధించవచ్చు అని కలెక్టర్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల హాజరు శాతం, సిలబస్ పురోగతి, బోధన నాణ్యతపై వివరాలు కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తి హాజరు నమోదు కావాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో వారిని మెరుగుపరచాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా చూడాలని అన్నారు. సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, పునరావృత పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని సూచించారు.

అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు.

ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థిని ప్లక్ష్య స్వయంగా వేసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించగా, ఆమె ప్రతిభను కలెక్టర్ అభినందించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ పుష్పలత, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత ఔత్సాహికులకు షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు

- విద్యార్థినీ, విద్యార్థులకు వ్యా సరచన పోటీలు
- ఔత్సాహికులు ఎవరైనా పాల్గొ నవచ్చు
- పోటీలలో పాల్గొనేవారు నూత నంగా రూపొందించినవీడియో లు, తీసిన ఫోటోలు ఉం డాలి
- అక్టోబర్ 21 ఫ్లాగ్ డే సందర్భంగా పోటీల నిర్వహణ
- ఈనెల 23వ తారీకు లోపు జిల్లా పోలీసు కార్యాలయంలో తమ ఫోటోలను వీడియోలను అందజేయాలి
- మొదటి మూడు బహుమతులను ప్రధానం చేసి, రాష్ట్ర స్థా యికి ఎంపిక
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థు లకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫ ర్లకు పోలీసు ఫ్లాగ్ డే అక్టోబర్ 21(అమరవీరుల దినోత్సవం) సందర్భంగా పోటీల నిర్వాహ ణకు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ ఆహ్వానించారు. ఔత్సాహికులు ఎవరైనా పాల్గొ నే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూని టీ పోలీసింగ్, మూఢనమ్మకా లు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వై పరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించ కుండా షార్ట్ వీడి యోలను రూపొందించాలని, పోలీసులు చేసిన సేవల ఫోటోలను అం దించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అరత లభిస్తుందనితె లియజేశారు. ఈ ఫోటోలను వీడియోలను అక్టోబర్ 23వ తారీకులోగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో, ఎన్ఐబి, ఐటీ కోర్ కార్యాలయా లలో ఫోటోలు పెన్ డ్రైవ్‌లో వేసిన షార్ట్‌ఫిలింను అందించాలని తెలిపారు.

**విద్యార్థులకు వ్యాస రచన పోటీలు :** పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆదిలాబాద్ జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థు లకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాష ల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొ నవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయ డం జరుగుతుందని, అంతే కాకుండా జిల్లా స్థాయిలో ప్రథ మ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి అని తెలిపారు. విద్యార్థులు ఈ అ వకాశాన్ని సద్వినియోగం చేసు కుని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పీ సూచించారు.

**వ్యాసరచన అంశం :**

(డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

పోటీలో పాల్గొనే విధానం

కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి

https://forms.gle/jaWLdt2yhNrMpe3eA

మీ పేరు, విద్యార్హత, ఇతర వివరాలు నమోదు చేయండి. వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దాని ని చిత్రం లేదా పిడిఎఫ్ ఫార్మా ట్‌లో (500 పదాలు మించకూ డదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సం ఘవిద్రోహశక్తులతో పోరాడి శ్ర మించి తమ అసువులు బాసి న పోలీస్ అమరవీరుల త్యా గాలను స్మరిస్తూ ప్రతి సంవత్స రం నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థిని, విద్యార్థులు, ఔత్సా హికులు పెద్ద సంఖ్యలో పాల్గొ ని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలి



- ఆశా వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత తగదు
- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి



**నిర్మల్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి మహా ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు మహా ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నిర్మల్ జిల్లా 3వ మహాసభ ఈరోజు ఖానాపూర్ పట్టణ కేంద్రంలో జరిగింది. ఈ మహాసభకు జయలక్ష్మి, బొమ్మెన.సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశా వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గౌరవించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గుర్తింపు గౌరవాన్ని కల్పించడం లేదని విమర్శించారు. నిర్దిష్టమైన పనిగంటలు లేకుండానే వెట్టి చాకిరి చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మహిళా శ్రామికులైన ఆశా వర్కర్ల శ్రమను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తుందని పేర్కొన్నారు ఆశా వర్కర్లు లేకపోతే గ్రామీణ ప్రాంత వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోతాయని తెలిపారు ఆశా వర్కర్లకు పని కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ధర్నాలు పోరాటాలు నిర్వహించకుండా పోలీసులు ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అరెస్టులు చేస్తూ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కుల్ని అరించటంలో కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఒకే విధమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇప్పటివరకు ఎందుకు జీవో విడుదల చేయలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చనిపోతే అంత్యక్రియలు ఖర్చు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం పోరాటమే మార్గమని పేర్కొన్నారు సిఐటియు నిర్వహించిన పోరాటాల వల్లనే ఆశా వర్కర్లకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. అసలు వేతనమే లేని స్థానంలో నుండి 9900 వేతనం పొందేటువంటి స్థాయికి ఆశ వర్కర్లు వచ్చారంటే అందుకు సిఐటియు పోరాటాలే కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో 550 మంది ఆశా వర్కర్స్ పనిచేస్తున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో నెలకు 18000 వేతనం పెంచుతామని వచ్చిన హామీని అమలు చేయాలి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుంది కనీస వేతనాలు %స్త్రళి%ను ఇప్పటివరకు సవరించలేదు వెంటనే సవరించాలి డిఎంహెచ్ఓ, కలెక్టర్ స్థాయిలో స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలి. మహాసభల ప్రారంభ సూచకంగా సిఐటియు జెండాని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత ఆవిష్కరించారు. గత మూడు సంవత్సరాల కాలంలో ఆశా వర్కర్లు నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలను జిల్లా కార్యదర్శి గంగామణి మహాసభ ముందు ఉంచారు. ఈ జిల్లా మహాసభకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, కిషన్ కుమార్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం.శంభు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేలి. నర్సయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత ఉపాధ్యక్షులు చంద్రకళ సుగుణ సులోచన లక్ష్మీ, సరిత ఇంద్రమాల పద్మ, కమల, సుగుణ, జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్, కో.కన్వీనర్ మేడపట్ల. నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి ప్రాణాలు కాపాడిన కడెం పోలీసులు

అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**ఖానాపూర్ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** ఖానా పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోని కడెం మండలంలోని లక్ష్మి సాగర్ గోదావరిలో చేపలు పట్టడానికి వెళ్లిన ఇద్దరు వ్యక్తులు ఒడ్డు దగ్గర చిక్కుకుపోయారు. ఈ విషయం తెలిసిన కడెం పోలీసులు వెంటనే స్పందించి, తెప్పలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా రక్షించారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని ప్రాణాపాయం నుండి కాపాడిన కడెం పోలీసుల తక్షణ స్పందనను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ అభినందించారు. ప్రజలకు ఎక్కడ సహాయం అవసరమైనా నిర్మల్ పోలీస్ వెంటనే అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.

## గ్రామాల్లో అంగన్వాడీల పోషణ మాసం





**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాసం సందర్భంగా ఖానాపూర్ మండలంలోని తర్లపాడు పాతర్లపాడు గ్రామాల్లో సామూహికంగా అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం పోషణ మాసంకార్యక్రమం జరిగింది సూపర్ వైజర్ శ్యామల మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు విధిగా పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని అవగాహన కల్పించారు. టీచర్లులు సుకన్య, గాయిత్రి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## అనంతపూర్‌లో దండారీ పండుగ ఆరంభం



**బజార్ హత్నూర్, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** ఆదివాసీ గిరిజనులు (గోండు లు) దండారీ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. దీపావళి పండగకు వారం, 9రోజుల ముందు నుంచి ఆదివాసీ గోం డులు, కొలాం గిరిజనులు సం స్కృతి, సంప్రదాయంగా భోగి పండుగతో దండారీ ఉత్సవాలు మొదలు పెడుతారు. మం గళవారం బజార్ హత్నూర్ మండలంలో ప్రారంభమయ్యా యి. అనంతపూర్ గ్రామానికి చెందిన గోండులు భోగి పండు గ చేసి దండారీ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో పటేల్ హిరాలాల్, మ హాజన్ భీంరావ్, దేవరి జంగు, సిడాం మానిక్ రావ్ గ్రామస్థు లు పాల్గొన్నారు.

## డబ్బా బారేగూడ, గ్రామంలో మాలి కులస్తుల ఉద్యమ పతాక జండా ఆవిష్కరణ.....



**చింతల మానేపల్లి, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలం డబ్బా బారేగుడ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జండా వార్చికోత్సవలలో బాగంగా మాలి కులస్తులతో కలిసి మాలి కులస్తుల ఉద్యమ పతాక జండాను సంఘం అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ ఆవిష్కరించారు. మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయ్ పూలే దంపతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపి మూడేళ్లు గడిచినా మాలీల ఎస్టీ హోదా బిల్లు కేంద్రం వద్ద పెండింగ్లో ఉందని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి మాలీలకు ఎస్టీ హోదా కల్పించి సామాజిక న్యాయం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గత ప్రభుత్వం అసెంబ్లీలో 2016 లో తీర్మానం చేసి మాలీలకు ఎస్టీ హోదా కల్పించి గిరిజన రిజర్వేషన్లను 10 శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వనికి పంపిందని తెలిపారు. 2023 లో మళ్లీ ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశమై అందులో వాల్మీకి బోయ, కైతీ లబాన మాలి (బారే) కులస్తులను కలిపి10% ఎస్టీ రిజర్వేషన్లను అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారి చేసిందని అన్నారు. ఇప్పటికీ ఆమోదించకుండానే కేంద్రం తన వద్ద పెండింగ్లో ఉంచుకుందని మాలీల సర్వే రిపోర్ట్ ఇంకా 2023లోనే పూర్తయినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అందలేదని, కేంద్ర ప్రభుత్వం చెబుతుందని, అందులో వాస్తవం ఎంత ఉందో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసంబద్ధ ప్రకటనల వల్ల మాలీ మధుర వాల్మీకి బోయ కులాలు నష్టపోతున్నాయని, వెంటనే వాళ్లకు సామాజిక న్యాయం లభించాలంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పది శాతం గిరిజన రిజర్వేషన్లలో ఈ మూడు కులాలనూ కలిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాలి మధుర వాల్మీకి బోయ మూడు కులాలు జేఏసీగా ఏర్పడి ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచైనా మహాత్మ జ్యోతిరావూ పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల స్ఫూర్తితో ఉద్యమించి మాకు రావలసిన రిజర్వేషన్ ఫలాలను పొందుతామన్నారని, అతి త్వరలోనే మాలి మధుర, వాల్మీకి బోయ నాయకులు కలిసి కార్యాచరణా ఏర్పాటు చేసుకుంటామని దానికి సంబంధిత మూడు కులాలూ కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా మాలి కులస్తులకు ఎస్టీ హోదా కల్పించి సామాజిక న్యాయం చేయకుంటే దిల్లీలో జంతర్మంతర్ వద్ద బారి ఎత్తున ధర్నాలు చేపట్టి ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మాలి కులస్తులు పాల్గొన్నారు.

## మాడగూడలో బోగి పూజ

**బజార్ హత్నూర్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హ త్నూర్ మండలంలోని మాడ గూడ గిరిజన గ్రామంలో మం గళవారం బోగి పండుగతో గుసాడీ దండారి వేడుకలు ప్రా రంభమయ్యాయి. ఈ కార్యక్ర మంలో పెద్దలు పటేల్ లక్ష్మన్, నాగోరావ్, హనుమంతు, సీతా రామ్, దయానంద్, నెమలి ఈ కలతో తయారు చేసిన టోపీలకు, దండారి దేవతలకు, గ్రామ స్తులతో, పిల్లలతో కలిసి పూజ చేసి పండుగలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఇటిక్యాల ఎస్సై కె రవి

– వాహనదారులు మూలమలుపుల దగ్గర నెమ్మదిగా వెళ్లాలి



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14: ఇటిక్యాల మండలం మునగాల గ్రామ శివారులోని మునగాల గ్రామం నుండి ఎర్రవల్లి కి వెళ్ళు రహదారిలో మూలమలుపుల దగ్గర ఉన్న ముళ్ల పొదల్ల వలన రోడ్ ప్రమాదాలు జరకుండా ముందస్తుగా అట్టి ప్రమాదాలను గుర్తించి జేసీబీ సహాయం తో తొలగించి రవాణా వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తన మంచి మనసుతో ముళ్ళ పొదలను తొలగించి మానవత్వం చాటుకున్న ఇటిక్యాల ఎస్ఐ కె.రవి.ఎస్సై వాహదారులతో మాట్లాడుతూ..ఎక్కడెక్కడ అయితే మూలమలుపులు ఉన్నాయో అటు మూలమలుపుల దగ్గర నెమ్మదిగా వెళ్ళవలసిందిగా వాహనదారులకు తెలపడం జరిగింది. మంచి పని చేసినందుకు ఎస్ఐ ని అభినందించిన వాహనదారులు.

# పోలీస్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ రాంలాల్ రాథోడ్






మక్థల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): సమాజంలో తమ చుట్టూ జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి కానీ విద్యార్థులు ఆపదలో ధైర్యంగా ఉంది పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ రాంలాల్ రాథోడ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం నారాయణపేట జిల్లా మక్థల్ పట్టణ పోలీస్ స్టేషన్ ను మాగనూరు మండలం నేరేడుగం గ్రామంలోని శ్రీ సిద్ద లింగేశ్వర విద్యాలయం విద్యార్థులు సందర్శించారు. విద్యార్థుల పోలీస్ స్టేషన్ సందర్శనలో భాగంగా సీఐ రాంలాల్ రాథోడ్ విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్,ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం,పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్ లో ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు, పోలీస్ చట్టాలపై అవగాహన తదితర అంశాలను ప్రాక్టికల్‌గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రాంలాల్ రాథోడ్ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించే విధానం, సంఘటన స్థలానికి చేరుకోవడం, సహాయక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే "ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించడం, చిన్నారుల్లో చట్టం పట్ల అవగాహన పెంచడం ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు లేదా గ్రామ ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా, అపరిచితులను చూసిన ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఎస్సై రేవతి, మక్తల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన అక్రమ రాయి తరలింపు

– బంద్ చేయించిన అడ్డాకుల తహసీల్దార్

– ఫిర్యాదు దారు శ్రీనుపై దామోదర్ రెడ్డి దాడి – అడ్డాకుల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు





అడ్డాకుల. అక్టోబర్ 14( ప్రజా జ్యోతి ) అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామం రామలింగేశ్వర స్వామి ఆలయం కొండపై ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చలవిడిగాహాకొండ రాళ్లను బ్లాస్టింగ్ చేసి చిన్న చిన్న ముక్కలతోపాటుహాలాయి కడీలను యంత్రాలతో కటింగ్ చేసి రాత్రి వేళలలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విషయం గురించి కందూరు గ్రామానికి చెందిన బి.సీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొత్త శీను సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మంగళవారం అడ్డాకుల తహసిల్దార్ శేఖర్ సిబ్బందితో పర్యవేక్షించి ఎలాంటి అనుమతులు లేని రాయి తరలింపును అడ్డుకొని నిలుపుదల చేశారు. అనంతరం రాయి అక్రమ తరలింపుకు పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి ఫిర్యాదు దారుడైన శీను పై దాడికి పాల్పడినట్లు తెలిసింది.. సాయంత్రం కొత్త శ్రీను దామోదర్ రెడ్డి పై అడ్డాకుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాను చేసిన ఫిర్యాదుకు న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్, ఎస్పీ, కార్యాలయాలు సంప్రదిస్తామని, అధికారులతో న్యాయం జరగకపోతే చివరికి హైకోర్టులో పిల్ వేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమించడమే మద్దిలేటి కిచ్చే నిజమైన నివాళులు





గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 14: గద్వాల నియోజకవర్గం గద్వాల కేంద్రంలో 2వ రైల్వే గేట్ దగ్గర కామ్రేడ్ మద్దిలేటి స్తూపం కాడ వివిధ ప్రజా సంఘాలునాయకులు నివాళులు అర్పించారు. నివాళులర్పించిన అనంతరం ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ.. 1969లో రక్తపుటేరులో తడిసిన తెలంగాణ ఒళ్ళు విరుచుకొని 90వ దశకంలో నూతన చైతన్యంతో గొంతెత్తింది. తెలంగాణ విముక్తి కోసం ఆరాటపడింది ప్రత్యేక తెలంగాణ సాధన కావలసిన నాయకత్వాన్ని తెలంగాణ సమాజం తయారు చేసుకున్నది. అట్లాంటి నాయకత్వంగా పులిమామిడి మద్దిలేటి 1998లో తెలంగాణ ఉద్యమంలోకి వచ్చాడు ఆ సంవత్సరంలోనే ఏర్పడిన తెలంగాణ జనసభ మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ గా.రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు జనసభను పాలమూరు జిల్లాలో విస్తరించే కృషిని కొనసాగించాడు. తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ టి.ఎస్.ఎఫ్ ను నిర్మాణం చేయడానికి విద్యార్థులను ఏకం చేశాడు బెల్లి లలితక్కను పౌరహక్కుల పురుషోత్తమును చంపేసి రాజ్యం భయానక స్థితిని కల్పించిన గుండె నిబ్బరంతో కార్యకర్తలను నిలబెట్టాడు నిప్పులు కురిసే నిర్బంధంలో కూడా మక్తల్ సంగెం బండ నుంచి ప్రజా చైతన్య యాత్రలు ప్రారంభించి జిల్లా వ్యాప్తంగా తిరిగి తెలంగాణ ఉద్యమానికి పునాదులు వేసి తెలంగాణకుజరుగుతున్న అన్యాయాన్ని ప్రజల ముందు ఆవిష్కరించాడు. 2004లో జరిగిన చర్చలు విప్లవద్యమం ప్రభుత్వం విఫలమయ్యాక రాజ్యం నల్ల దండు మూఠాల చేత మద్దిలేటి సహచరుడు కనకాచారిని చంపేసి మరి కొందరిని చంపుతామని బెదిరిస్తున్న కాలంలో మొక్కవోని ధైర్యంతో నిలబడ్డాడు. అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిన రాజ్య దుర్మార్గాన్ని ఎండగట్టడంలో వెనుకడుగు వేయలేదు. తీవ్ర నిర్బంధంలో తెలంగాణ జనసభ. తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ లు పని చేయలేని రోజుల్లో తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష చల్లారిపోకుండా ఉండటానికి తెలంగాణ విద్యావంతుల వేదికలో చురుకుగా పనిచేశాడు. 2007లో ప్రారంభమైన తెలంగాణ ఐక్య కార్యచరణ కమిటీలో భాగమై జిల్లా బాధ్యతలు చేపట్టాడు జేఏసీ ఏర్పడిన తొలి రోజుల్లో మహబూబ్నగర్ జిల్లా జేఏసీ కన్వీనర్ గా పనిచేశాడు జేఏసీతో విభేదించి 2010లో ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి ప్రజా ఫ్రంట్ ను పాలమూరులో అగ్రభాగాన నిలబెట్టాడు. ఆకుల భూమయ్య అమరత్వం తర్వాత ప్రజా ఫ్రంట్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ఉద్యమానికి నాయకత్వం అందించాడు తెలంగాణ సాధన కోసం జరిగిన అన్ని రకాల పోరాటాలలో భాగమై లక్ష్యసాధనలో తమే వంతు పాత్ర నిర్వర్తించాడు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రైతుల నిరుద్యోగుల శ్రీశైలం ముంపు బాధితుల సమస్యలు పరిష్కారం కాలేదని భావించిన మద్దిలేటి ప్రజాస్వామ్య ప్రత్యేక తెలంగాణ కోసం ప్రజా ఫ్రంట్ శ్రేణులను సిద్ధం చేస్తూ తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా పనిచేశాడు. మద్దిలేటి నిరంతరం పనిచేయటంలోనే తృప్తి పొందే కార్యకర్త పౌర హక్కుల కోసం. చెంచుల జీవితం గురించి అంటరానితనానికి వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం పోలేపల్లిసెజ్ పాతపల్లి మాదిగల ఆత్మగౌరవ పోరాటం డిబిర్స్ కంపెనీ వ్యతిరేక పోరాటం పాలమూరు వలస కూలీల సమస్య సీడ్ పత్తి రైతుల సమస్యల పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో పాటు పోలవరం పులిచింతల కంతనపల్లి ఓపెన్ కాస్టు కవ్వాల టైగర్ జోన్ మొదలైన ప్రజా వ్యతిరేక ప్రాజెక్టులపై ఒకటేమిటి భిన్న సమస్యల మీద భిన్న పార్శ్వాలలో ఉద్యమాలు నిర్మాణం చేశాడు ఎన్నడూ విశ్రాంతి కోరుకొని మద్దిలేటి తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటూనే కిమ్స్ హాస్పిటల్ లో గుండెపోటుకు గురై అమరుడయ్యాడు ఇది ముమ్మాటికి రాజ్యం కుట్రపూరితంగా హత్య చేసిందని వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శుభాన్,తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మన్యంకొండ,పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ బాషా, డెమోక్రటిక్ టీచర్స్ యూనియన్ ఉదయ్ కిరణ్,చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు జయమ్మ, సునీత,ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ జిల్లా అధ్యక్షులు దానయ్య,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీం పాష,యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు రంగస్వామి టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్మూడు జిల్లా కమిటీ సభ్యులు నాగిరెడ్డి,స్వామి, మద్దిలేటి సహచరి దానమ్మ, కూతురు బెల్లి లలిత, ప్రకాష్,జనం సాక్షి జర్నలిస్ట్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పట్ల బిజెపి ద్వంద వైఖరి వీడాలి

– బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి

– బీసీ 42 శాతం రిజర్వేషన్లు కై ఉద్యమిస్తాం

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్




నాగర్ కర్నూల్లో అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) బీసీల పట్ల బిజెపి ద్వంద వైఖరిని వీడనాడాలని బీసీల రిజర్వేషన్లు అమలయ్యే విధంగా సహకరించాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ అన్నారు. ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల మండల కార్యదర్శిల సమావేశం దేశనాయక్ అధ్యక్షతన టీఎన్జీ వో భవనంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ... దేశంలో జనాభా ప్రకారం వెనుకబడిన కులాలకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పిస్తూ లక్ష్యంతో కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా బీసీలకు42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 అమలు చేసి రాష్ట్ర శాసనసభలో ఆమోదం తెలిపి గవర్నర్ కు మరియు రాష్ట్రపతికి బిల్లులు పంపిస్తే ఆ బిల్లులకు ఆమోదం తెలపకుండా పెండింగ్లో ఉన్న బిల్లులు బిజెపి నాయకులు ఆమోదం తెలిపేలా ప్రయత్నం చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు దొంగ నాటకాలు ఆడుతున్నారని నాటకాలు ఆపి రాష్ట్రపతి మరియు గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే ఆమోదం తెలిపేలా కృషి చేయాలని లేదంటే బీసీల గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదని ఆయన ఈ ఈసందర్భంగా అన్నారు.. కర్ణాటక తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న ప్రభుత్వాలు అందులో భాగంగానే తెలంగాణలో బీసీ జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు జరిగేలా న్యాయ పరమైన చిక్కులు లేకుండా ప్రభుత్వం జీవో నెంబర్ 9 తెచ్చినట్లు ఆయన అన్నారు కర్ణాటక రాష్ట్రంలో 52% తమిళనాడులో 69% శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత సాధించగా తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం న్యాయపరమైన లేకుండా జీవో 9 విడుదల చేసినట్టు తెలిపారు కానీ బిజెపి అండదండలతో కొందరు బీసీ నాయకులుగా రాజ్యసభ పదవులు పొంది బిజెపికి వంత పాడుతున్నారని చేతనైతే బిజెపి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని అది చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో బీసీ ప్రజలను మోసం చేస్తూ మేము అసలైన బీసీ నాయకులమని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు.. అందులో భాగంగానే రిజర్వేషన్లు రద్దు ఆపాలని కోర్టులను ఆశ్రయించినారని ఆయన అన్నారు అందులో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ప్రెస్ మీట్లు పెట్టి బీసీ రిజర్వేషన్లకు మేము అడ్డు కాదని ఇతర పార్టీల పై నెట్టడం రాజకీయంగా బీసీల లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా బిజెపి బీసీల పట్ల అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరి వీడి దొంగ నాటకాలు ఆపాలని పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే ఆమోదం తెలిపేలా ప్రయత్నం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు శివ వర్మ శంకర్ నాయక్ అశోక్ బాలస్వామి నరసింహ నాగరాజు నిర్మల పరుశరాములు దశరథం అశోక్ పొందిల రామయ్య మధు సింగ్ సైదులు పాల్గొన్నారు

# ఓపెన్ అథ్లెటిక్స్‌కు సాంకేతిక అధికారిగా శ్రీనఎంపిక

నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) వరంగల్ జిల్లా జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 16వ తేదీ నుండి



18వ తేదీ వరకు నిర్వహించబోయే ఇండియన్ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు ఎద్మ శ్రీను యాదవ్ సాంకేతిక అధికారిగా ఎంపిక అయ్యారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సాంకేతిక అధికారిగా బాధ్యతలు అప్పజెప్పినా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి,టెక్నికల్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.జాతీయ స్థాయి పోటీలకు సాంకేతిక అధికారిగా ఎన్నిక కావడం పట్ల సీనియర్ క్రీడాకారులు,గ్రామస్థులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు

– దామరగిద్ద ఎస్సై రాజు

దామరగిద్ద అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): దామరగిద్ద మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు



లేకుండా మంగళవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నటువంటి దౌల్తాబాద్ మండలం సుల్తానాపూర్ తండా గ్రామానికి చెందిన శంకర్ నాయక్ తండ్రి రాము నాయక్ ట్రాక్టర్ నంబర్ టీజీ 34 టి 1284 ను విట్టలాపూర్ గ్రామ శివారులో దామరగిద్ద పోలీసు అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# రైతులకు వేరుసెనగ విత్తనం పంపిణీ



నర్వ అక్టోబర్ 14 ప్రజాజ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల రైతులకు నేషనల్ మిషన్ ఆన్ ఎలిజబుల్ ఫైల్ సీడ్స్ వెరైటీ జి జే జి 32 అనే వేరుశెనగ విత్తనాన్ని రైతులకు నర్వ మండల వ్యవసాయ అధికారిని అఖిల రెడ్డి ఏ ఈ ఓ ల ఆధ్వర్యంలో మరియు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల చెన్నయ్య సాగర్ శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

– ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క – బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు నిరంతర పర్యవేక్షణలో ఉన్నాయి

– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్ : అక్టోబర్ 14 ప్రజాజ్యోతి బెస్ట్ అవలైబుల్ స్కీమ్ పాఠశాలల విద్యార్థులను యాజమాన్యం ఇబ్బందులు పెడితే పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లుతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టరేట్లోని వీడియో సమావేశ భవనం నుండి, బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్ కార్పొరేషన్ శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థులను బకాయిల పేరుతో పాఠశాలల్లోకి అనుమతిని నిరాకరించి విద్యార్థులను అవమానించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలయందు వసతుల కల్పనకు ప్రభుత్వ నిబంధనల మేరకు కొనసాగేలా ఉన్నాయా లేవా అనేది తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో విద్యారంగ అభివృద్ధిపై, విద్యార్థుల సంక్షేమంపై జరుగుతున్న చర్యల వివరాలను జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరిస్తూ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ శాఖ పరిధిలో 8 బెస్ట్‌అవైలబుల్ పాఠశాలలు పనిచేస్తున్నాయని, 208 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న 9 బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 1,159 మంది విద్యార్థులు చదువుతున్నారని వారి సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సక్రమంగా ఉపయోగపడుతున్నాయని,పాఠశాల విద్యార్థులకు ఎలాంటిసమస్యలు లేవని భోజనం,వసతి, విద్యా సౌకర్యాలు అందుతున్నాయని,పాఠశాలల నిర్వహణ సక్రమంగా జరుగుతోందని వివరించారు. ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు నిరంతర పర్యవేక్షణలో ఉన్నాయని,విద్యార్థుల హాజరు,బోధన నాణ్యత, వసతుల స్థితి వంటిఅంశాలను తరచు పరిశీలిస్తున్నారని అన్నారు. పాఠశాలల పనితీరు మెరుగుపరచడానికి తానే వ్యక్తిగతంగా పర్యటనలు నిర్వహిస్తున్నానని, అవసరమైన సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ మరియు సామాజిక సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో,అలాగే విద్యార్థుల సంక్షేమానికి సహకరిస్తున్నట్లు కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి తెలిపారు.గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఫిరంగి,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి గోపాల్ నాయక్,సాంఘిక సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు రాగమని,కవిత తదితరులు పాల్గొన్నారు.

## మహా రుద్ర యాగ స్థల పరిశీలన



**పరకాల, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** కార్తీక మాస మహా రుద్ర యాగ మహోత్సవం, పరకాల పట్టణము నవంబర్ 3న జరిగే కార్తీక రెండవ సోమవారం రోజున మహోత్కృష్టముగా జరుపబడు కార్తీక మాస మహా రుద్ర యాగ మహోత్సవమును నిర్వహించుటకు "త్రితలయుక్త " అష్టోత్తర శత (108) స్తంభ మహాయాగ శాలా నిర్మాణము, మరియు అష్టోత్తర శత (108) యాగ కుండములను ఆగమ శాస్త్ర నియమాలను అనుసరిస్తూ మహా రుద్ర యాగ సమితితో ప్రముఖ పండితులు, బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ యాగ స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహా రుద్రయాగ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్ రాణీ ఆధ్వర్యంలో పోషణ మాసం..



**పరకాల, అక్టోబర్ 14,(ప్రజాజ్యోతి) :** జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నాగారం సెక్టార్, కామారెడ్డి పల్లి గ్రామంలో సెక్టార్ సూపర్వైజర్ రాణీ ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా పోషకహార అవగాహన కార్యక్రమం, గర్భిణీ స్త్రీలకు పోషణ శ్రీమంతం, ఆరునెల నెల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షీలా మేడం, అంగన్వాడీ టీచర్ రజిత, సుచరిత ఆశ, మమత, సంధ్య ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు తల్లులు పాల్గొన్నారు.

## జీరో బ్యాలెన్స్ అకౌంట్ల పేరుతో మోసం

**- వినియోగదారుల కేంద్రాలపై చర్యలు చేపట్టాలి.**
**- బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్.**






**పరకాల, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** జీరో బ్యాలెన్స్ ఖాతాలపై 500 రూపాయలు వసూలు చేస్తోన్న వినియోగదారుల కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్న బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పరకాల ఎస్బిఐ బ్యాంకు మేనేజర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన జీరో అకౌంట్ల పేరిట ఈశ్వర్ వినియోగదారుల కేంద్రం 500 రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. రోజు 200 నుండి 500 అకౌంట్లు తీస్తున్న విద్యార్థుల దగ్గర నుండి వినియోదారుల కేంద్రాలు 500 వసూలు చేయడం వెనక బ్యాంక్ అధికారులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయని ప్రశ్నించాల్సిన అవసరం వస్తుందని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో ఉన్న ఎస్బిఐ వినియోగదారుల కేంద్రాలపై బ్యాంక్ అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, కార్యదర్శి దార్న సునీల్, సంగా నరేష్ పాల్గొన్నారు.

## నూతన డిజిపిని కలిసిన ఈ.వి. శ్రీనివాస్ రావు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,(ప్రజాజ్యోతి):** ఇటీవల రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల శివధర్ రెడ్డిని హైదరాబాద్లోని ఆయన కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 21 నుండి ప్రారంభమయ్యే పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు.

దీనికి డిజిపి బత్తుల శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## సన్నూరు మాజీ సర్పంచ్ భీష్మా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



**రాయపర్తి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఉమ్మడి సన్నూరు గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి సభ్యులను పరామర్శించిన టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంల ఉమ్మడి సన్నూర్ మాజీ సర్పంచ్ కుందూరు బిస్మా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఆశ్రఫ్ పాషా, చందు సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ - రాయపర్తి పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**నడికూడ, అక్టోబర్ 14,(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తిలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అభ్యసన స్థాయిలను పరీక్షించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకుని వంట గదులను పరిశీలించి మెనూ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న మెనూ చార్ట్ ను జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలలోని వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ రాణి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి, భరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం

**- పరకాలలో "సంఘటన్ సృజన్ అభయాన్" - జిల్లా అధ్యక్షుల ఎన్నిక పారదర్శకంగా జరుగుతుంది**





**పరకాల, అక్టోబర్ 14,(ప్రజా జ్యోతి) :** మంగళవారం పరకాల పట్టణంలోని "లలిత కన్వెన్షన్ హాల్" లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన"సంఘటన్ సృజన్ అభియాన్ - ఏఐసిసి మరియు పిసిసి పరిశీలకులతో" పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి పరిశీలకులుగా ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, పిసిసి కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్,అబ్జర్వర్ లుగా దుర్గం భాస్కర్, మసూద్, రేణుక లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ)ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని అన్నారు.బిసంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలతోనే డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఏఐసీసీ నేతృత్వంలో టీపీసీసీ ఆధ్వర్యంలో తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందచేస్తారని అన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు. కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయని అన్నారు. అనంతరం నియోజకవర్గం లోని మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు

## మాజీ సర్పంచ్ భీష్మా రెడ్డి మృతి బిజెపి పార్టీకి తీరని లోటు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**
**- లేగా రామ్మోహన్ రెడ్డి**
**- చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపిన**
**- మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు**





**రాయపర్తి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఉమ్మడి సన్నూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ కార్యకర్త మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి దశ దినకర్మ కార్యక్రమానికి మంగళవారం హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు లేగ రామోహన్ రెడ్డి, వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరామలు వరంగల్ జిల్లా మాజీ మేయర్.టి. రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నూరు గ్రామంలో బిజెపి నాయకులు తీరని లోటు అన్నారు. ఆయన సేవలు అన్నివేళల్లో ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు.

## ఆపదలో మీ నేస్తం... 108 సర్వీస్ ప్రాణ రక్షణలో అగ్రగామి




**హసన్ పర్తి, అక్టోబర్-14 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ సర్వీస్పై జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన వైద్య సేవలు అందించడంలో 108 సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అంబులెన్స్లో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలు, మందుల నిల్వలను పరిశీలించిన ఆయన, ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు 24 గంటల సేవ అందించాలని సూచించారు. 108 సేవ ద్వారా ప్రజలు ఒక కాల్తోనే ఉచిత వైద్య సహాయం పొందగలరని, కాలర్ జిపిఎస్ ఆధారంగా కేవలం 30 సెకండ్లలో అంబులెన్స్ బయలుదేరి క్షతగాత్రుడిని సమీప హాస్పటల్కు తరలిస్తుందని తెలిపారు. జనవరి నుండి సెప్టెంబర్ వరకు హసన్ పర్తి మండలంలో 108 సేవల ద్వారా 1019 ప్రాణాలు కాపాడినట్లు సమాచారం. ఈ సేవలో నిబద్ధతతో పని చేస్తున్న సిబ్బందిని ఉమ్మడి జిల్లా మేనేజర్ నజీర్, జిల్లా సూపర్వైజర్ శ్రీనివాస్ అభినందించారు. ప్రజలు ఎక్కడైనా ప్రమాదం, అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు 108 నంబర్కి వెంటనే కాల్ చేసి సేవను వినియోగించుకోవాలని సూచించారు. హసన్ పర్తి అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్స్ నరేష్, ప్రకాష్, పైలెట్లు నాగరాజు, ఓదేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యం - 108 సేవ నిరంతరం మీతోనే!



అత్యవసర సమయాలలో ఆపదలో ఉన్న క్షతగాత్రులను ఆదుకోవడంలో నేను చేస్తున్న సేవ సంతృప్తికరంగా ఉంది యాక్సిడెంట్, అనారోగ్యం, గర్భిణీలను ఆసుపత్రికి తరలించడంలో ఎప్పుడు అప్రమత్తతతో ఉంటాము.

మెడికల్ టెక్నీషియన్, ప్రకాష్

## పంకెనలో పసుపు, నలుపు పట్టీలతో పాము

- అరుదైనది, అత్యంత విషపూరితమైనది గా గుర్తింపు
- బ్యాండేడ్ క్రైట్ గా గుర్తించిన పలువురు
- భయభ్రాంతులకు గురైన ప్రజలు



**పలిమెల అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో అరుదైన పసుపు, నలుపు పట్టీలతో కూడిన పాము ప్రత్యక్షమైన సంఘటన సోమవారం రోజున చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నలుపు మరియు పసుపు రంగు పట్టీలు కలిగిన పాము గ్రామంలోని బొచ్చు లచ్చయ్య ఇంట్లో దూరిందని దాన్ని చూసిన కుటుంబ సభ్యులు ఇంటి నుండి బయటకు పరుగు తీశారని ఆ పాము ఇంటిలో ఎటు వైపు ఉందో చూద్దాం అని వెళ్లిన గ్రామస్తుల పై దాడి చేద్దామని ప్రయత్నించగా పాము దాడి నుండి తప్పించుకునే ప్రయత్నం తో చనిపోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ పామును చూసిన పెద్దలు, గ్రామస్తులు ఆశ్చర్య పోయారు ఇప్పటి వరకు ఇలాంటి పాముని ఎప్పుడూ చూడలేదని బహుశా గోదావరి ప్రవాహంలో సుదూర ప్రాంతం నుండి కొట్టుకొని రావచ్చునని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. పలువురు విద్యావంతులు మాట్లాడుతూ ఈ పాము బ్యాండెడ్ క్రైట్ అని అంటారని ఇది నలుపు మరియు బంగారు వర్ణం లాంటి పసుపు రంగు పట్టీలతో ఉంటుందని ఇది అత్యంత అరుదైనది మరియు విషపూరితమైనది అని ఇది అరదుగా భారతదేశంతో పాటు అగ్ని ఆగ్నేయ ఆసియా ప్రాంతాలలో జీవిస్తుందని తెలిపారు.

## భానోత్ కైక మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు





**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పానీష్ తండా గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ లాలు నాయక్ భార్య బానోత్ కైక ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాజీ ఎంపిపి అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, టిఆర్ఎస్ నాయకులు, సింహాద్రి, మధు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గానికి మహర్దశ

**- బిటి రోడ్లు, బంజారా భవనాలకు మాహర్దశ**
**- తండాలకు, గూడాలకు 24 కోట్ల 30 లక్షల రూ, బీటీ రోడ్లు మంజూరు.**
**- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ని మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంశాలపై ప్రతిపాదనలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఆప్యాయంగా స్వాగతిస్తూ, చెల్లమ్మ, బాగున్నావా అని స్నేహపూర్వకంగా పలకరించారు. చర్చలో భాగంగా ఇటీవల పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థన మేరకు వివిధ మండలాల్లోని తాండాలు, గూడాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. దానికి సంబంధించిన జ?24 కోట్ల 30 లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.ఓ) ను మంత్రి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి అందజేశారు. గతంలో 6 కోట్లు రూ, తో కలిసి మొత్తం 30కోట్ల 30 లక్షల రూ, పాలకుర్తి నియోజకవర్గానికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మా నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాలకు ఇది అభివృద్ధి మార్గం ప్రారంభం. ఈ నిర్ణయం వల్ల తాండాల ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయి, రవాణా సౌలభ్యంఏర్పడుతుంది అని పేర్కొన్నారు. అదే సందర్భంలో, ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో బంజారా భవనాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని మంత్రిని అభ్యర్థించారు. దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సానుకూలంగా స్పందిస్తూ, పాలకుర్తి నియోజకవర్గంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. వారి సామాజిక, సాంస్కృతిక అవసరాల దృష్ట్యా తాండాలు, గూడాలను మరింత అభివృద్ధి చేసేందుకు బంజారా భవనాలను మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారు. మంత్రివర్యుల ఈ నిర్ణయం నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల కొత్త ఉత్సాహం నెలకొంది. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాల పెంపు, రోడ్ల నిర్మాణం, సామాజిక మౌలిక వసతుల కల్పన వంటి అంశాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతర కృషి మరోసారి స్పష్టమైందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

## సమస్యల పరిష్కారానికి నిరాహార దీక్ష



**చిట్యాల(ప్రజాజ్యోతి) అక్టోబర్ 14 :** సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ చిట్యాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ విభాగ్ కన్వీనర్ సుజిత్ లు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇంటర్ డిగ్రీ విద్యార్థిని విద్యార్థుల కోసం హాస్టల్ వసతి కల్పించాలని అన్నారు. హై స్కూల్ సమీపంలో ఉన్న బ్రాందీ షాపును తొలగించి నిర్మాణం పూర్తయిన బస్టాండును ప్రారంభించాలని జూనియర్ కళాశాలలో టాయిలెట్లు లేక విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో దీక్షలు ఉధృతం చేస్తామని వేల్పుల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అజయ్ కళాశాల అధ్యక్షుడు కౌశిక్ శేషవర్ధన్ అభిరామ్ గణేష్ హేమంత్ జయప్రకాష్ వినయ్ సూరజ్ సాయి చరణ్ నాని కిరణ్ ప్రణయ్ మహేష్ శంకర్ అభినయ్ రామకృష్ణ వరుణ్ తేజ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి యువకుడు దుర్మరణం

అడ్డగూడూరు14( ప్రజా జ్యోతి) :
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామ శివార్లలోని ఇండియన్ పెట్రోల్ పంప్ సమీపంలో అనంతారం బ్రిడ్జి ముందు రోడ్డు అదుపుతప్పి ప్రమాదం జరిగిందని





స్థానికులు 100 ఫోన్ చేయగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తుండగా సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కుంబం రాజు తండ్రి రామ్మూర్తి వయసు 29 సంవత్సరాలు వృత్తి కారు డ్రైవర్ కులం గౌడ్ వ్యక్తి తన టు వీలర్ వెహికల్ నెంబర్ టీజీ29 7335 తో పాటు రోడ్డుపై పడిపోయినట్లు గుర్తించారు.బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి జేబులో దొరికిన మొబైల్ ఫోన్ ద్వారా అతని తల్లిదండ్రులకు సమాచారం అందించడం జరిగింది.తదుపరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో మృతుడు భువనగిరిలో తన స్నేహితుడి అంత్యక్రియలకు హాజరై,తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగి,మరణించాడని తేలింది.మృతునికి ఒక కుమారుడు 6 సంవత్సరాలు కుమార్తె 3 సంవత్సరాలుకుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# నేటి నుండి మండల వ్యాప్తంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

## మండల పరిధిలోని గ్రామాల్లో పశు వైద్య శిబిరం

తుంగతుర్తి, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):
మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి నుండి నుండి వచ్చేనెల 14వ తేదీ వరకు పశువైద్య శిబిరాలు నిర్వహించి పశువులకు సోకిన గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఏ . నరేష్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈనెల 15 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు వెలుగు పల్లి, వెంపటి గ్రామాల్లో 22 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు అన్నారం, గొట్టిపర్తి 25 వ తేదీలో సంగం, రావులపల్లి, 30 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు కొత్తగూడెం, తూర్పు గూడెం, నవంబర్ 1 వ తేదీ నుండి 3 వ తేదీ వరకు కరివిరాల, మానాపురం, 4 తేదీ నుండి 6 వ తేదీ వరకు తుంగతుర్తిలో, 7 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు కేశవా పురం, సూర్య తండా, మంచ తండ, 10 వ తేదీ నుండి 12వ తేదీ వరకు గానుగ బండ, బండ రామారం గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. కావున ఆ గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం**

**పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యను వెంటనే నిర్మూలించాలని ధర్నా**

నాగార్జునసాగర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):
నాగార్జునసాగర్ పైలన్ కాలనీ కొన్ని వార్డులలో ఉన్న తాగునీటి సమస్యలను అధికారులు వెంటనే నిర్మూలించాలని బిఆర్ఎస్ పార్టీ ఫోర్ లీడర్ ఐదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ హిరేకర్ రమేష్ జి ఆధ్వర్యంలో పట్టణ మహిళలతో మంగళవారం జాతీయ రహదారిపై ధర్నా





నిర్వహించారు,నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలన్ కాలనీ లో కొన్ని వార్డులలో గత ఏడు రోజుల నుండి మోటర్లు రిపేరు అయిన కారణంగా మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారితో నీళ్లు లేని బిందెలతో పైలన్ కాలనీ బైపాస్ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ పార్టీ ఫ్లోర్ లీడర్ హీరేకార్ రమేష్ జి,ధర్నా నిర్వహించారు,ఈ సందర్భంగా రమేష్ జి మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మంచి నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని అధికారులు గమనించకపోవడం సోచనీయమన్నారు కూలి పని చేసే పేద ప్రజలకు మంచినీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు గత ఏడు రోజులుగా మోటార్ రిపేర్ చేయకుండా ఎన్ఎస్పి అధికారులు సమయాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా అధికారులు మోటర్లు రిపేర్లు చేసి ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని అన్నారు,జిల్లా కలెక్టర్ స్పందించి మోటార్లపై అలసత్వం వహించిన అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సభావత్ చంద్రమౌళి నాయక్ గుజ్జుల కొండలు, నకిరేకంటి సైదులు,కోదండరావు,మన్సూర్ కోట్ల సైదులు నాట్కో యూసుఫ్ అంజయ్య రాములునాయక్ గుజ్జుల వెంకటేశ్వర్లు ఏడుకొండలు లక్ష్మణ్ నాయక్ పాపులు సిద్దయ్య కోదండ తిమ్మలు వెంకటేశ్వర్లు రషీద్ కృష్ణ తిమ్మలు మహిళలు సైదాబీ వీనా బాయ్ అరుణ సులోచన పద్మ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

**ఏఐసిసి డిసిసి ఎన్నిక పరిశీలకుడు శరత్ రౌత్**

**పార్టీ విధేయుడికి, సమన్వయంతో పనిచేసే వారికే డిసిసి గా అవకాశం**

**పిసిసి అబ్జర్వర్ సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి**

**పార్టీ కోసం పని చేసే వారికి డిసిసి పదవి**

**ఎమ్మెల్యే మందుల సామెల్**







తుంగతుర్తి, అక్టోబర్ 14,(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుని ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని ఏఐసీసీ పరిశీలకుడు, డిసిసి అధ్యక్షుని ఎన్నిక జిల్లా ఇన్చార్జి శరత్ రౌత్ అన్నారు.డిసిసి అధ్యక్షుడు ఎంపికకు సంబంధించి మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామెల్, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి తో కలిసి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య యుతంగా,పార్టీ నాయకులు, కార్యకర్త మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందులో భాగంగానే తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సమావేశం నిర్వహించామని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు నియామకం తర్వాత బ్లాక్,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు.క్షేత్రస్థాయిలో పర్యటించి డిసిసి అధ్యక్షుడు నియామకానికి సంబంధించి అందరి అభిప్రాయాలను తీసుకుంటామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వ్యక్తికి, అందరినీ సమన్వయపరిచే వ్యక్తికి, అందరి అభిప్రాయాలను తీసుకొని డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ... రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన కనుగొనంగా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని,అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ సమీకరణలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుతంగా, పారదర్శకంగా డిసిసి అధ్యక్షులను ఎంపిక చేస్తుందని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఎంపిక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో ఎవరైనా డిసిసి అధ్యక్షుని కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. డిసిసి అభ్యర్థి ఎంపికకు సంబంధించి పార్టీ శ్రేణులు వ్యక్తిగతంగా కానీ,సమిష్టిగా కానీ తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, పీసీసీ అధికార ప్రతినిధి అన్నె పర్తి జ్ఞాన సుందర్, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, యోగానంద చార్యులు, ఆకుల బుచ్చిబాబు, పిసిసి, డిసిసి కార్యవర్గ సభ్యులు,9 మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సంవిధాన్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మిక పర్యటన

## పొగాకు రహిత ఆరోగ్య యువత

గుండాల, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):
గుండాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు







మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు మండల కేంద్రంలో ఎన్ని ఇందిరమ్మ ఎన్ని ఇండ్ల పూర్తయ్యాయి ఎన్ని పూర్తి కావాలి అని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రంలో ఉన్న వాటర్ సంపు రిపేరు గురించి అడిగి తెలుసుకుని ఏఈఆర్డబ్ల్యూఎస్ ఇన్స్పెక్షన్ వర్క్ కంప్లీట్ చేయమని చెప్పారు విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ స్టాఫ్ గురించి అడిగి తెలుసుకో మరియు ఫీల్డ్ స్టాఫ్ సమయపాలన పాటిస్తూ ఫుల్ యూనిఫాంలో ఉండాలని సూచించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు మాసాన్ పల్లి ఏఎన్ఎం పోస్ట్ ఖాళీ గురించి డిహెచ్ఎంఓతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్ స్టాఫ్ అందరూ సమయపాలన పాటించేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటగదిని పరిశీలించి స్టాక్ ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు "పొగాకు రహిత ఆరోగ్య యువత" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పొగాకు పట్ల సిగరెట్ల పట్ల బీడీలు గుట్కా పాన్ మసాలా హుక్కా వంటి రూపాల్లో ఉపయోగించబడుతాయని తెలియజేశారు పొగాకు వాడడం వల్ల కలిగే నష్టం గురించి విద్యార్థులకు వివరించారు మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమైన నికోటిన్ అనే రసాయనం వల్ల మత్తు అలవాటు ఏర్పడుతుంది ఇతరులు పొగ త్రాగి వదలిన పొగ వల్ల పిల్లలు గర్భిణీలు ఇతరులకు కూడా ప్రమాదం జరుగుతుంది అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చండీ రాణి, ఎంపీఓ సలీం, సిహెచ్ఓ వెంకటేశం, డాక్టర్ ప్రవీణ్ కుమార్, హెచ్ వి కరుణ, ప్రధానోపాధ్యాయులు జి చంద్రకళ, ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భావి భారత క్రీడాకారులుగా ఎదగాలి

## క్రీడల్లో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

## ఇండోర్ స్టేడియంలో అత్యాధునిక లైటింగ్ సిస్టం ప్రారంభం

కోదాడ టౌన్, అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి):
క్రీడల్లో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఏటుకూరి రామారావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో గల ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్





క్రీడాకారుల కొరకు ఆధునిక టెక్నాలజీతో సొసైటీ నిధులు మూడున్నర లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా కోదాడలో తాము దాతల సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసేందుకు ఎంతగానో కృషి చేశామని క్రీడాకారులు ఇట్టి స్టేడియంలో శిక్షణ పొంది క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, బీసీ మెంబర్స్ సురేష్ రెడ్డి, శ్రీధర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా, కార్యకర్తలకు అండగా చెవిటి

## డిసిసి అధ్యక్ష పదవి చెవిటి వెంకన్న యాదవ్ కె ఇవ్వాలి

## ఏఐసీసీ అబ్జర్వర్ కు వినతి పత్రాలు అందజేసిన పార్టీ కార్యకర్తలు

తుంగతుర్తి, అక్టోబర్, 14,(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి



పార్టీ విధేయుడుగా పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న నాయకుడు చెవిటి వెంకన్న యాదవ్ కే కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వాలని పార్టీ శ్రేణులు మూకుమ్మడి గా కోరారు. డిసిసి ఎంపికపై మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో 9 మండలాలకు సంబంధించి బ్లాక్ కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ నాయకు లతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం కొనసాగింది. జిల్లా డిసిసి పీఠాన్ని పార్టీ విధేయుడైన చెవిటి కే ఇవ్వాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రె స్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ తో పాటు పార్టీ అనుబంధ సం ఘాల నాయకులంతా ఏఐసీసీ అబ్జర్వర్ శరత్ కౌర్ కు వినతి పత్రాలు అంద జేశారు. అభిప్రాయ సేకరణకు వచ్చిన నాయకులు మొదటి పేరుతో పాటు మరికొంతమంది పేర్లు చెప్పాలని సూచించగా పార్టీ శ్రేణులు మరో పేరు చెప్పడానికి ఇష్టపడలేదు. వెంకన్న యాదవ్ తో పాటు సెకండ్ ఆప్షన్, థర్డ్ ఆప్షన్ గా పేర్లు చెప్పాలని అబ్జర్వర్లు సూచించినప్పటికీ ప్రతి ఒక్కరూ మరో ఆప్షన్ లేదని చెవిటి కే ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ విధేయుడుగా, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటున్నాడని పార్టీ శ్రేణులు తెలిపారు. చెవిటికి డిసిసి పదవి ఇస్తే పార్టీ శ్రేణులు అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతాడని పేర్కొన్నారు. పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడంతో పాటు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ముందుకు పోతుందని తెలిపారు.

# స్వాములకు 8 వ రోజు జరిగిన అన్న ప్రసాద వితరణ

అనంతగిరి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):
మండల పరిధిలో తెలంగాణ శబరిమల గా పేరొందిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదానం 8వ రోజు సైతం ఘనంగా కొనసాగింది.అయ్యప్ప దీక్ష చేపట్టిన 350



మంది స్వాములు అన్న ప్రసాద వితరణ బిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామి వారి కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. 58 రోజులపాటు జరిగే ఈ అన్న ప్రసాద వితరణకు దాతలు ఎవరైనా ఉంటే సహకరించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలోపందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు,గాదం లింగయ్య, పి. నరసింహారావు, , వట్టి కృష్ణయ్య,అల్లెబోయిన కోటయ్య,గాదం శ్రీను,సంగబోయిన ఉపేందర్, సి హెచ్ రామకృష్ణ, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతగిరి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):
అనంతగిరి మండల పరిధిలో గల వాయిలసింగవరం గ్రామంలో 6వ వార్డు లో గల ప్రాథమిక పాఠశాల దగ్గర డబల్ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గద్దె రామారావు, కొల్లు సుబ్బారావు, వీరబోయిన సైదులు ,రేవూరి సురేష్ తదితరులు పరిశీలించారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు అంతేకాకుండా రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు మండలం నుండి వాయిలసింగపరం గ్రామానికి డబల్ రోడ్డు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మరియు కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు



### టౌన్ సీఐ శ్రీధర్‌కు
## బోర్లం నాయకుల సన్మానం



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన తుల శ్రీధర్ ను బోర్లం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న సిఐ మండలి అశోకు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్, మాజీ ఉపసర్పంచ్ మమ్మయి కాశిరాం, సాయికిరణ్, గుజ్జరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సి ఐ మాట్లాడుతూ గుట్కా మట్కా పేకాట స్థావరాలు నడుపుతున్నట్లు సమాచారం వస్తె కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### పంచాయతీ కార్యదర్శులతో
## ప్రత్యేక సమావేశం: ఎంపీడీఓ



**బీర్కూర్ అక్టోబర్ 14( ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం ఎంపీడీవో మహబూబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు తక్షణమే ముగ్గులు వేయించి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు ప్రారంభించిన వెంటనే బేస్‌మెంట్ లెవెల్ వరకు పనులు పూర్తి చేసి వచ్చే వారం లోపు ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఒక ఇంటిని గృహప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. రోజూ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెలాఖరుకల్లా ఇంటి పన్ను వసూళ్లలో 100 శాతం సాధించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలకు గ్రామ కమిటీ చేయూత



**కమ్మర్‌పల్లి అక్టోబర్ 14, ప్రజా జ్యోతి.** గత కొద్దీ రోజుల క్రితం కమ్మర్ పల్లి చెరువు లో చేపలు పట్టడానికి వెళ్లి కరెంటు షాక్ తో మృతి చెందిన గోసంగి కులానికి చెందిన ఇద్దరు యువకుల వాళ్ల కుటుంబ సభ్యులకు గ్రామ సంఘం నుండి బియ్యం, నూనె, నిత్యవసర సరుకులు, లాంటి చిన్న సహాయం అందజేసి నట్లు కమ్మర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగ రామస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం లో బాధిత కుటుంబలు, గ్రామ కమిటీ సభ్యులు చిన్న మల్లయ్య, నిమ్మ ప్రసాద్, సున్నం మోహన్ లు పాల్గొన్నారు.

### బాలికల పాఠశాలలో
## క్రీడా దుస్తులు వితరణ



**మోర్తాడ్ అక్టోబర్ 14( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు రాజా రాజేశ్వర ఆగ్రో ఏజెన్సీ దేవరాజు మంగళవారం క్రీడా దుస్తులను పంపిణి చేశారు. 5000 రూపాయల విలువ గల క్రీడా దుస్తులను బాలికలకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులో కూడ రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ వ్యాయామ ఉపాధ్యాయుడు శ్యామ్ ఉపాధ్యాయులు రవీందర్ వినోద్ రాము అనిత ఇందిరా భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

### విద్యార్థినులకు ప్రత్యేక బస్సు
## సర్వీసులు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పోచారం





**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** దేశాయిపేట్ దుర్కి శివారులో వసతి గృహ విద్యార్థినుల విద్యాభ్యాసం కోసం పడుతున్న ప్రయాణ ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తక్షణమే స్పందించి విద్యార్థినుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేయించారు. బాన్సువాడ పట్టణం నుంచి తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం వెళ్తున్న సమయంలో దుర్కి శివారులోని ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రహదారిపై బస్సు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థినులను గమనించిన పోచారం తక్షణమే వాహనాన్ని ఆపి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు బస్సులు సమయానికి రాకపోవడంతో, ఇప్పటికే వచ్చిన బస్సులు నిండిపోయి ఆపడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోచారం వెంటనే బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రవి కుమార్ తో ఫోన్‌లో మాట్లాడి ఉదయం కళాశాల నుంచి బాన్సువాడ వరకు, సాయంత్రం బాన్సువాడ నుంచి కళాశాల వరకు విద్యార్థినుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులను నడపాలని ఆదేశించారు. విద్యార్థినులు సమయానికి కాలేజీలకు వెళ్లే విధంగా భద్రత దృష్ట్యా ఈ చర్య తీసుకున్నారని పోచారం పేర్కొన్నారు. తమ సమస్యపై వెంటనే స్పందించి ప్రయాణ ఇబ్బందులను పరిష్కరించినందుకు విద్యార్థినులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టీటీఐ భవనాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలోని ఎన్‌హెచ్-44 పక్కన ఉన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టిటిఐ) భవనాన్ని మంగళవారం జిల్లా పోలీస్ అధికారి యం.రాజేష్ చంద్ర, సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ తో పాటు అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భవనాన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి అవగాహన కల్పించడం, అలాగే ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌గా ఉపయోగించబోతున్నాం. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా ఈ సెంటర్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది అని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలపై శిక్షణ (ట్రైనింగ్) ఇవ్వడం, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారా నిర్వహించబడతాయని ఎస్పీ పేర్కొన్నారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ కి జిల్లా ఎస్పీ సూచనలు జారీ చేశారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు.

## సామాజిక సమస్యలపై పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం

- దొంగతనాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ప్రజలకు చైతన్యం





**గాంధారి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం రోజు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై పిసి ప్రవీణ్ ప్రజలకు అవగాహన కల్పించారు. టోల్ ఫ్రీ నంబర్ 1930 ద్వారా మోసపూరిత కాల్స్ లేదా ఆన్‌లైన్ మోసాల గురించి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే కామారెడ్డి షీ టీమ్స్ సభ్యులు డబ్ల్యుపిసి సౌజన్య, పిసిఎస్ భూమయ్య, భాను మహిళల భద్రతపై చైతన్యం కల్పించారు. షీ టీమ్స్ నంబర్ 8712686094 మరియు అత్యవసర సమయాల్లో డయల్ 100 ద్వారా సహాయం పొందవచ్చని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావం, గంజాయి మరియు డ్రగ్స్ వల్ల యువత ఎదుర్కొంటున్న ప్రమాదాలపై వివరించారు. భరోసా టీమ్ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న హత్యలు, లైంగిక నేరాలు, బాల్య వివాహాలపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించింది. పిసి రాజేందర్ మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. పోలీస్ కళాబృంద ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, యు.శేషారావు, పిసిఎస్ ప్రభాకర్, సాయిలు పాటలతో, మాటలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ప్రయాణికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం



**ఎల్లారెడ్డి, అక్టోబర్- 14 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని తొమ్మిది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025%-%26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి జి. నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు 2025 ఫిబ్రవరి 23న నిర్వహించబడిన ప్రవేశ పరీక్షకు హాజరై ఉండాలి. ఇప్పటికే జరిగిన ప్రవేశ పరీక్షల వివిధ దశల్లో సీటు పొందిన విద్యార్థులు ఈ అవకాశానికి అర్హులు కాదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలను మించకూడదని తెలిపారు. అభ్యర్థులు 2024%-%25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ నుండి 8వ తరగతి వరకు పూర్తి చేసి ఉండాలి. దరఖాస్తు చేసిన విద్యార్థులకు ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని సూచించారు. తగిన సంఖ్యలో హాజరైన విద్యార్థులు అందుబాటులో లేని పక్షంలో, హాజరుకాని వారికి ద్వితీయ ప్రాధాన్యత, ఇతరులకు తృతీయ ప్రాధాన్యత క్రమంలో లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు అక్టోబర్ 16,17 తేదిలోపు ఎల్లారెడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుతో పాటు హాల్ టికెట్, కులము, ఆదాయ ధృవ పత్రాల ఒరిజినల్ జిరాక్స్ తో జాతచేయాలని తెలిపారు.

## సుధాపల్లిలో 13 అక్టోబర్ నుండి 17 వరకు సీపీఆర్ వారోత్సవాలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 14** ఇందల్వాయి. డిచ్పల్లి మండలంలోని సుద్దాపల్లి లో తెలంగాణ సాంఘిక సంక్షేమ(బాలికల ) సుద్దాపల్లి లో సి.పి.ఆర్. వారోత్సవాలు 13అక్టోబర్ - 17అక్టోబర్ వరకు సందర్భంగా సి.పి.ఆర్(కార్డియో పల్మనోరీ రీసర్సిటేషన్)పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. గుండె ఆగిపోయే క్రమం లో "గోల్డెన్ హావర్ "లో సి. పి. ఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాన్ని కాపాడాలని జిల్లా ఎపిడమిక్ సెల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. వెంకటేష్, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు వ్యాయామం, నడక, మంచి అలవాట్లు, పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు. వ్యక్తి స్పృహ కోల్పోయిన వెంటనే వ్యక్తిని సురక్షిత ప్రదేశంలో పడుకోబెట్టి, వ్యక్తిని పిలిచి, పల్స్ చూసి ఛాతి పై 30సార్లు గట్టిగా నొక్కి, నోటి ద్వారా గాలిని ఇవ్వాలని, ఒక్క నిమిషంలో 120 సార్లు చాతిపై నొక్కాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య బోధకులు వేణుగోపాల్, %=దీూఖ% డాక్టర్ తహీమీనా, ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ నళిని, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, రాజేందర్, ఎం.ఎల్.ఎచ్.పి. మాలెహ సుల్తానా, వెంకట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, వనిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎన్‌పీఏ రికవరీపై
## డీపీఎం శ్రీనివాస్ సమీక్ష



**గాంధారి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చద్మల్ గ్రామ సంఘంలో మంగళవారం రోజు బ్యాంకు లోన్ ఎన్‌పిఏ రికవరీ అంశంపై డిపిఎం శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౧ గ్రామ సంఘాల్లో ఉన్న బ్యాంకు లోన్‌లు ఎన్‌పిఏగా, పెండింగ్‌గా ఉన్నవాటిని సమయానుకూలంగా వసూలు చేయాలని సూచించారు. అలాగే బ్యాంకు లింకేజీ (బి.ఎల్.) అచీవ్‌మెంట్‌పై పలు సూచనలు చేసి, కొత్త సంఘాల ఏర్పాటులో జరుగుతున్న ప్రగతిని పరిశీలించారు. డిపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, "బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం వడ్డీ రాయితీ ఇస్తుంది. కాబట్టి ఆ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అన్నారు. అలాగే ఆయన, ప్రతి మహిళా సంఘంలో ఎక్కువ మంది మహిళలను చేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంఘాల్లో చేరిన ప్రతి మహిళకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీ మరియు సంబంధిత వివోఏలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

### మద్యం దుకాణాలకు
## నేటి వరకు జిల్లాలో (193) దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి స్టేషన్ పరిధి లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 54 దరఖాస్తులు, దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 32దరఖాస్తులు. ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 25దరఖాస్తులు . బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 44దరఖాస్తులు .బిచ్కుంద స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 38దరఖాస్తులు వచ్చాయి. నేటి వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 193దరఖాస్తులు వచ్చాయి.

### గుండెపోటుతో
## యువ న్యాయవాది మృతి

**గాంధారి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)** గుండెపోటుతో యువ న్యాయవాది మృతి చెందిన ఘటన గాంధారి మండల కేంద్రంలో విషాదాన్ని నింపింది. మండల కేంద్రానికి చెందిన సామ సుధీర్ (31)



అనే న్యాయవాది మంగళవారం ఉదయం ఆకస్మికంగా గుండెపోటుకు గురయ్యాడు. ఉదయం లేవగానే బ్రష్ చేస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సుధీర్ మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండే సేవాభావం కలిగిన న్యాయవాదిగా ప్రసిద్ధి చెందాడు. గ్రామస్థులకు పలు సేవలు చేస్తూ అందరి ఆదరణ పొందేవాడు. ఆయన ఆకస్మిక మృతితో గ్రామంలో దుఃఖఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఆరు నెలల బాబుతో పాటు తల్లి ఉన్నారు. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు కన్నీరుమున్నీరయ్యారు. యువ న్యాయవాది మరణవార్త విన్న సహచర న్యాయవాదులు, గ్రామస్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

### బషీరాబాద్ ఐటీఐని
## సందర్శించిన కలెక్టర్





**కమ్మర్ పల్లి అక్టోబర్ 14,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గల ప్రభుత్వపారిశ్రామిక శిక్షణ కేంద్రం ను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణ రెడ్డీ సందర్శించారు. నూతనంగా నిర్మాణం చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లోని మిషన్ వర్క్, హాస్టల్ వసతి, పవర్ కనెక్టన్, ఫర్నిచర్,, సివిల్ వర్క్, ట్రాన్స్పరెంట్ తదితర అంశాల పై శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ కోటి రెడ్డీ ని అడిగారు. శిక్షణ ప్రమాణలపై పలు సూచనలు చేశారు. మరిన్ని వివరాలు అడిగారు, తనిఖీ లు చేశారు. అయన వెంట తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ రాజ శ్రీనివాస్, ఎంపీవో సదా సీవ్, అర్ఐ శరత్, ట్రయినింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏటీఓ సంతోష్ సిబ్బంది వున్నారు.

## విద్యార్థులకు"సూపర్ బ్రెయిన్ యోగ"నిర్వహించిన అందే జీవన్ రావు

**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 14** ఇందల్ వాయి మండలంలోని ఇందల్వాయి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో "సూపర్ బ్రెయిన్ యోగా" అనే అంశంపై గుంజీళ్ళ కార్యక్రమాన్ని అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు నిర్వహించినారు. పాఠశాల విద్యార్థులకు అందె జీవన్ రావు సూపర్ బ్రెయిన్ యోగ" యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అంతర్జాతీయంగా సాధన చేస్తున్నారని తెలిపినారు. సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీళ్ళ మెరుగైన విధానమని, క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగ చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని ఆ పరిశోధన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు. సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన జ్ఞాపక శక్తి,ఏకాగ్రత, మెరుగైన శ్రద్ధ, సమస్యా పరిష్కారం, అభ్యసనం, గుర్తుంచుకోవడం, సృజనాత్మకత, మానసిక పెరుగుదల,మానసిక సమతుల్యత మొదలైనవి పెంపొంది సమస్యలు మరియు ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపినారు. యోగ ప్రాముఖ్యత పెరుగుతున్న తరుణంలో సూపర్ బ్రెయిన్ యోగా వలన విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు. కావునా గుంజీళ్ళు తీయడాన్ని శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాలని అన్నారు. బహుళ ప్రయోజనాలు ఉన్న సూపర్ బ్రెయిన్ యోగాను పాఠశాలలో శిక్షణలో భాగంగానే పరిగణించి అమలు చేయడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని అందె జీవన్ రావు తెలిపినారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించినారు. తాను జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సమర్పించిన పరిశోధనా పత్రాల ప్రతులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నకు అందజేసినారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ,ఉపాధ్యాయినులు అందె జీవన్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించినారు.



# రాయితీపై శనగ విత్తనాల పంపిణీ



**గజ్వేల్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** జగదేవ్ పూర్ మండలం లోని రైతు వేదిక నందు రైతులకు ఎన్ బి ఈ జి 47 రకం శనగ విత్తనాల ను పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి చే ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడితే ఎన్ బి ఈ జి 47 అనే శనగ రకం ఏపుగా 50 సియం పెరగడం వల్ల మిషన్ హార్వెస్టింగ్ కు అనుకూలంగా ఉంటుందన్నారు. జాతీయ ఆహార భద్రత పోషణ మిషన్ 2025 పథకం లో భాగంగా మండలానికి 32 బ్యాగుల 8 క్వింటాలు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ మాట్లాడుతూ రైతులు యాసంగి సీజన్ లో ఆరు తడి పంటల వైపు మొగ్గు చూపాలని అన్నారు. అలాగే రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... పత్తి పంట దిగుబడి ఆశాజనకంగా లేనందున ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అన్ని పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంతో
# ఆటలు ఆడితే కఠిన చర్యలు తప్పవు
### – జిల్లా కలెక్టర్ కె హైమావతి





**సిద్ధిపేట రూరల్ , అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** కామన్ డైట్ మెనూలో ఉండాల్సిన విధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని , ఆలా కాకుండా పిల్లల ఆరోగ్యంతో ఆటలు ఆడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. మంగళవారం సిద్ధిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.కామన్ డైట్ మెనూలో ఉండాల్సిన మిక్స్డ్ వెజిటేబుల్ కర్రీ, సాంబార్ స్థానంలో కేవలం ఆలుగడ్డ-టమోటా కూర, పచ్చిపులుసు మాత్రమే వండినట్టు గుర్తించి కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పచ్చిపులుసు పెడుతూ పిల్లల ఆరోగ్యం పాడుచేస్తున్నారని వంట సిబ్బందిపై మండిపడ్డారు. స్వయంగా పిల్లల దగ్గర కూర వడ్డింపును పరిశీలించి, ఈ భోజనం సరిపోదు మళ్లీ కూర వండి అందించండని వెంటనే ఆదేశించారు.కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థుల హాజరు ప్రకారం రైస్, కూరగాయలు కొలతతో అందించాలని తెలిపారు. ప్రిన్సిపల్, వంట సిబ్బంది, ఇన్‌చార్జిలపై డీఈఓకి ఫోన్ ద్వారా కఠిన చర్యల కోసం ఆదేశాలు ఇచ్చారు.

# పీఆర్సీని వెంటనే అమలు చేయాలి




**సిద్దిపేట రూరల్ , అక్టోబర్ 14,(ప్రజజ్యోతి) :** ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం సరికాదని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలంలోని వెంకటాపూర్, బుస్సాపూర్, తోర్నాల, రావురుకుల, రాఘవాపూర్, సీతారాంపల్లి, చింతమడక, మాచాపూర్, పెద్దలింగారెడ్డిపల్లి, పుల్లూరు తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీపీటీఎఫ్ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లుల విషయంలో ప్రభుత్వం మాట తప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఐదు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డ్స్ నిబంధనలు రూపొందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అబ్దుల్ అజీజ్, మండల అధ్యక్షులు సి.హెచ్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజు, రాందాస్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, గౌతమి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే ప్రధాన లక్ష్యం
### – ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్




**సిద్దిపేట,అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** ట్రాఫిక్ విషయంలో ప్రజల సౌకర్యం కోసం వ్యాపారులు కూడా సమాన బాధ్యత వహించాలనీ,ట్రాఫిక్ నిబంధనలు పాటించే వారికి ఎప్పుడూ పోలీస్ శాఖ సంపూర్ణ సహకారం ఉంటుందని ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ తెలిపారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాల అభివృద్ధి , ప్రజా భద్రత కోసం ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో వైన్స్ , బార్స్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బార్, వైన్ షాప్ వద్ద సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఫుటేజ్‌ను కనీసం ముప్పయి రోజులపాటు నిల్వ ఉంచాలన్నారు. పోలీసు శాఖ అడిగినప్పుడు వెంటనే అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రతి బార్, వైన్ షాప్ వద్ద కస్టమర్ల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం తప్పనిసరన్నారు. ప్రతి షాప్ వద్ద కనీసం ఒక సెక్యూరిటీ గార్డ్ ఉండాలి, వాహనాల క్రమబద్ధమైన పార్కింగ్, కస్టమర్ నియంత్రణ బాధ్యత వారికి అప్పగించాలని సూచించారు.షాపు పరిసరాల్లో సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయడం యజమానుల బాధ్యత అని పోలీసు అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ సీఐ వాసుదేవరావు, టూ టౌన్ సీఐ ఉపేందర్ పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు
### – ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్

**సిద్దిపేట, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలతో చెలగాటమేనని సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై భారీ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, రాజీవ్ రహదారి మరియు పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 18 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు బ్రీత్ ఎనలైజర్ ద్వారా నిర్ధారణ అయ్యింది.మంగళవారం కేసులను సిద్దిపేట 1వ అదనపు న్యాయమూర్తి కుమారి వి. తరణి గారు విచారించారు. విచారణ అనంతరం 18 మందికి మొత్తం ₹23,300/- జరిమానా విధించారు,ఒక వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష,మరొక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ప్రతిరోజూ నిర్వహిస్తున్నామన్నారు.

# రైతు మన శ్వాస
### – తోర్నాల గ్రామంలో రైతు సదస్సు
### – వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించిన కలెక్టర్






**సిద్ధిపేట రూరల్ , అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :** ఆహారం ప్రతి మనిషికి ప్రాథమిక అవసరమని , రైతు కష్టమే ఈ దేశాన్ని నిలబెట్టిందని కలెక్టర్ కె. హైమావతి పేర్కొన్నారు.సిద్ధిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో నడుస్తున్న తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు చేస్తున్న రీసెర్చ్ ప్రజలకు ఉపయోగపడేలా మారడం ఆనందకరమని ప్రశంసించారు.తాను ఇరవై సంవత్సరాల వయస్సు వరకు స్వయంగా వ్యవసాయమే చేశానని, అందువల్ల ప్రతి పంట దశ నాకు తెలిసిన విషయమేనని అన్నారు.గతంలో సంప్రదాయ పద్ధతుల్లో సాగు జరిగేదని, ఇప్పుడు కాలానుగుణంగా రైతులు కొత్త రకాలు , కొత్త పద్ధతులు స్వీకరిస్తున్నారనడం సంతోషకరమన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగం ఆరోగ్యం, నేల, నీరు, గాలి కాలుష్యానికి కారణమవుతోందని హెచ్చరించారు.విద్యార్థులు చూపిస్తున్న ఆర్గానిక్ , ప్రకృతి అనుసంధాన వ్యవసాయ పద్ధతులను నేర్చుకొని రైతులు అమలు చేయాలని పిలుపునిచ్చారు.మంచి ఆహారం ,ఆరోగ్యమైన జీవనం ఒక్కరోజులో సాధ్యం కాదని, క్రమంగా ప్రతీ కుటుంబం రసాయన రహిత ఆహారం వైపు అడుగు వేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమములో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి సంతోష్ కుమార్, ఏడీఏ పద్మ, ఏజీ కళాశాల సిరిసిల్ల అసోసియేట్ డీన్ సునీత దేవి, నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి ,వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు, బీజేఆర్ కళాశాల సిరిసిల్ల విద్యార్థులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం
### – టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్



**సిద్దిపేటఅర్బన్,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి)** రక్తదానం ప్రాణదానంతో సమానమని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్ అన్నారు. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ హెడ్ సీతాకాంత మోహాపత్ర,ఏ డి ఓ ఏ జగిత్యాల క్లస్టర్ రాము ఆదేశానుసారం పద్మభూషణ్ రతన్ టాటా ప్రథమ వర్ధంతి వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సిద్దిపేట బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మేనేజర్ శ్రావణ్,అసిస్టెంట్ మేనేజర్ నవీన్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్స్,లీడర్స్ పలువురు రక్తదానం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్ మాట్లాడుతూ.. పద్మభూషణ్ రతన్ టాటా ప్రథమ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట బ్రాంచ్ లో రక్తదాన శిబిరం, ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమని,రతన్ టాటా ఎందరికో ఆదర్శమని అన్నారు.ఆయన వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు.ఈ రక్తదాన శిబిరంలో 30 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, బ్రాంచ్ స్టాఫ్,అడ్వైజర్స్, లీడర్స్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో సత్తా చాటిన ఎంజేపీ విద్యార్థులు
### – రాష్ట్ర స్థాయికి ఐదుగురు విద్యార్థులు ఎంపిక





**దౌల్తాబాద్ అక్టోబర్ 14: ప్రజా జ్యోతి** జిల్లాస్థాయి క్రీడల్లో సత్తా చాటిన మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోబీ మెదక్, సంగారెడ్డి పట్టణాలలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ విభాగంలో అండర్ 19 మరియు 14 విభాగంలో గురుకుల కళాశాల మరియు పాఠశాల విద్యార్థులు 11 మెడల్స్ సాధించారు . రాష్ట్రస్థాయి క్రీడల కోసం విద్యార్థులు అండర్ 14 (విష్ణు వర్ధన్. దేవీ దాస్, భాను ప్రసాద్, గణేష్, గిరీష్)బీ అండర్ 19 భరత్ మరియు జశ్వంత్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం గర్వించదగ్గ విషయమని ఆమె కొనియాడారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు సాయి కృష్ణ, బస్వరాజ్, డాంబు అభినందించారు.

# ప్రోప్రేటర్ శివను అభినందించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 14 :** మండలం లోని పోతం శేట్ పల్లి టి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన తాటి బెల్లం టి పాయింట్ ప్రోపరేటర్ శివకుమార్ మంగళవారం నాడు నర్సాపూర్ శాసనసభ్యులు వాకీటి సునీత లక్ష్మారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడుపాయల దుర్గాభవాని మాత దర్శనానికి వెళ్లే భక్తులకు మరియు మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలు దారులకు సైతం అందుబాటులో ఉండే విధంగా జాతీయ రహదారి పక్కనే తాటి బెల్లం టి పాయింట్ ఏర్పాటు చేసి సేద తీర్చుతున్న ప్రొప్రైటర్ శివ, చందు లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో యువత మండల అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ సర్పంచులు ఎంపీటీసీ లు కొమ్ముల యాదగౌడ్, చిట్యాల యాదయ్య, సాయిని సిద్దిరాములు, నంగునూరీ గౌరీ శంకర్, సోమా నర్సిములు తదితరులు ఉన్నారు.

# కళ్ళకల్ నూతన గ్రామపంచాయతీ
## ప్రారంభించిన ప్రారంభించినట్లుగా నూతన గ్రామపంచాయతీ?

- పంచాయతీ కార్యకలాపాలు అద్దె భవనంలోనే
- పంచాయితీ అద్దె భవనానికి నెలకు 10 వేల రూపాయలు అద్దె చెల్లిస్తున్న పంచాయతీ అధికారులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా లేక పంచాయతీ నిర్లక్ష్యమా అనే పలు సందేశాలు ప్రజల్లో వినిపిస్తున్నాయి





**మనోహరాబాద్, అక్టోబర్ 14( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న మేజర్ గ్రామపంచాయతీ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టారు. కలకల్ గ్రామపంచాయతీ ప్రారంభించిన ప్రారంభించినట్లుగా మిగిలిపోయింది. నూతన గ్రామపంచాయతీ భవనం రెండు అంతస్తులు పూర్తయిన నూతన పంచాయతీ భవనంలో కార్యకలాపాలు చేపట్టకుండా అధికారులు నెలకు సుమారు. 10 వేల రూపాయలు చెల్లించడమేంటని గ్రామ ప్రజలు పంచాయతీ అధికారులపై పలు ఆరోపణలు చేస్తున్నారు. పంచాయతీ భవనాన్ని నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా లేక పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా అని పలు విమర్శలు గ్రామ ప్రజలు చేస్తున్నారు. ఇలా అద్దె భవనంలో పంచాయతీ కార్యకలాపాలు నిర్వహిస్తూ నెలకు10 వేల రూపాయలు చెల్లించి కల్లాకల్ గ్రామ ప్రజలపై భారం మోపుతున్నారని పంచాయితీ అకౌంట్లో ఉన్న డబ్బులు అభివృద్ధికి ఖర్చు పెట్టకుండా ఇలా అద్దెలు చెల్లిస్తూ చివరకు గ్రామ ప్రజలకు మిగిలేది బూడిదే అని ఆ గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి అద్దె భవనం వీడి గత ప్రభుత్వం నిర్మాణం చేసిన నూతన గ్రామపంచాయతీ భవనంలో కార్యకలాపాలు చేపట్టాలని గ్రామానికి చెందిన పలువురు కోరుతున్నారు.

## కొనుగోలు
# కేంద్రాలను వినియోగించుకోవాలి
### తహసిల్దార్ జ్ఞాన జ్యోతి



**మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14** ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని మాసాయిపేట తహసిల్దార్ జ్ఞాన జ్యోతి కోరారు. మాసాయిపేట మండలం అచ్చంపేట గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఏవో కవిత ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఉద్దండ పురం నర్సింలు, హనుమంతరావు, గిర్ధవార్ ధన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
### – మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
### – తహసిల్దార్ బాలలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ అనంత్ రెడ్డి





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14** వెల్దుర్తి మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి ప్రారంభించారు. మండలంలోని వెల్దుర్తి, శెట్టిపల్లి, బందపోసంపల్లి, చర్లపల్లి కుకునూరు జలాల్పూర్, మంగల్పర్తి, మానేపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున, రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బాల లక్ష్మి కోరారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యాన్ని కి వారం రోజులనే రైతు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని అన్నారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ పథకం ప్రజలకు వరం లాంటిది.....

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**బాలాపూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ పథకం ప్రజలకు వరం లాంటిదన్నారు. అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు చికిత్స నిమిత్తం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు అనారోగ్యాలతో ఆర్థిక ఇబ్బంది ఎదుర్కొంటున్న వారు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, అర్కాల కామేష్ రెడ్డి, నాయకులు సిద్దాల బీరప్ప, దిండు భూకేష్ గౌడ్, శ్రీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్లా, అశోక్ ,విజయ్, మాధవరెడ్డి, పంతంగి మాధవి, సునీత బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ సామల హేమ

- బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- కార్పొరేటర్ హేమ ఓటర్లకు పిలుపు





**సికింద్రాబాద్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఖాళీ అయిన స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల ప్రచార ఉప్పందుకుంది . బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు టికెట్ కేటాయించడంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో సికింద్రాబాద్ సీతాఫల్మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత తరపున విస్తృత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన హేమ. మాగంటి కుటుంబం జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి విశేషంగా సేవలందించిందని, అందువల్ల మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ముందుకెళ్లింది. రైతులు, మహిళలు, పేదవర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు అయ్యాయి అని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజల బతుకులు కష్టాల్లో పడ్డాయి అని మండిపడ్డారు. ఈ ఉపఎన్నిక ప్రజలు ప్రభుత్వానికి గుణ పాఠం చెప్పే సమయం వచ్చింది అని పేర్కొన్నారు. మాగంటి సునీత విజయం తెలంగాణ రాష్ట్ర ని మరోసారి వెలుగు కావాలని పిలుపునిచ్చారు.

ఈ ప్రచారంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి సునీతకు ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతుందని స్థానిక నాయకులు తెలిపారు.

## మార్స్ పెట్‌కేర్ ఆధ్వర్యంలో పెయింట్ విత్ పప్పీస్

- గ్లోబల్ ఎడాప్షన్ వీకెండ్-25 వినూత్న వర్క్ షాప్ నిర్వహణ




**హైదరాబాద్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** బాధ్యతాయుతంగా పెంపుడు జంతువులను పెంచుకోవడం, మానవత్వంతో వీధి జంతువులను అక్కున చేర్చుకోవడంపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ పెట్ కేర్, స్నాకింగ్, ఫుడ్ కంపెనీ అయిన వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న మార్స్ పెట్ కేర్ సంస్థ మార్స్ గ్లోబల్ ఎడాప్షన్ వీకెండ్-2025 అనే ఒక ముందడుగు వేసింది. పావసానా సంస్థతో కలిసి ఒక రోజంతా 'పెయింట్ విత్ పప్పీస్' అనే వర్క్‌షాప్‌ను తమ కార్యాలయం, ఉత్పత్తి కేంద్రంలో నిర్వహించినట్లు మార్స్ పెట్ కేర్ ఇండియా ఎండీ సలిల్ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని 11 నగరాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 14 స్వచ్ఛంద సంస్థలు, వందలాది మందివాలంటీర్లు, వేలాది మంది విజిటర్లు పాల్గొని దత్తత తీసుకోవడం, నేర్చుకోవడం లాంటివి చేశారు. అమెరికా, ఇంగ్లండ్, బ్రెజిల్, మెక్సికో, ఫిలిప్పీన్స్, థాయ్‌ల్యాండ్, ఆస్ట్రేలియ, భారత్ లాంటి 25 దేశాల్లో మార్స్ గ్లోబల్ సంస్థ నిర్వహించిన 'టు లైవ్స్ ఛేంజ్డ్' అనే కార్యక్రమంలో భాగంగానే పెయింట్ విత్ పప్పీస్ కూడా నిర్వహించినట్లు తెలిపారు. పావసానా సహ వ్యవస్థాపకురాలు అనన్య మాట్లాడుతూ మార్స్‌తో కలసి పనిచేయడం ఎంతో అనందంగా ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌తో పాటు వారాంతంలో దత్తత, టీకా కార్యక్రమాలను కూడా స్థానిక సంస్థలు, ఎన్ఎస్ఏఏఎస్ మేడ్చల్, బ్లూక్రాస్ హైదరాబాద్‌లతో కలిసి నిర్వహించినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లు వస్తే పంచాయతి కార్యదర్శికి డబ్బులు ఇవల్సిందే

- గ్రామానికి ఎపుడు వస్తాడో ఎపుడు పోతాడో ఎవరికీ తెలువదు, - పైసలు ఇస్తేనే పనులు లేదంటే నిర్లక్ష్యం,
- మీడియాతో మాట్లాడిన భాదితురాలు.గ్రామా మాజీ ఉప్ప సర్పంచ్ రాజు










**యలాల్ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** ఆయనో గ్రామా పంచాయతి కార్యదర్శి గ్రామ ప్రజలకు సేవ చేయాల్సింది పోయి పైసలు ఇస్తేనే పనులు లేదంటే ఏదో ఒకటి చెప్పి పనులు కాకుండా నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తూ ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నారని గ్రామ ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు మీడియాతో తెలిపారు.మంగళవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వడ్ల భాలమ్మ మాట్లాడుతూ... నా పేరు వడ్ల బాలమ్మ మా ఊరు పేరు ముకుందాపూర్ నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇల్లు నిర్మాణ పనులు చేస్తున్నాను బెస్మెంట్ బిల్లు లక్ష రూపాయల బిల్లు రాగానే గ్రామ పంచాయతి కార్యదర్శి గోపాల్ నా వద్ద వేయి రూపాయలు తిసుకునారని ఆమె మీడియా సమవేశంలో తెలిపారు.అనంతరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజు మాట్లాడుతూ...గ్రామంలో గ్రామ ప్రజలు వివిధ పనుల నిమిత్తం పంచాయతి కార్యాలయంకు వస్తే పంచాయతి కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదని పాఠశాల ముందు ఉన్న మురుగు కాల్వ నిండి దుర్వసన వస్తున్న పట్టించు కోవడం లేదని పైపు లైన్ పగిలి పోయి నెల రోజుల నుండి కలుషితమైన నిల్లు వస్తునాయని కలుషితమైన నీళ్లతో ప్రజలు రోగాల భారిన పడే అవకశం ఉందని అన్నారు. పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని పంచాయతి కార్యదర్శి గ్రామనికి రావడం అంగన్ వాడి సెంటర్లో కూర్చొని కాలయాపన చేసి ఊరి బయటి రోడ్ పై నుండి వెళ్లిపోతారని గ్రామనికి ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తారో అర్థం కావడం లేదని సంబందిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మీడియాతో కోరారు. ఈ మీడియా కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాండూరు మార్కెట్‌లో దడువాయిగా పనిచేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి) :** తాండూర్ మార్కెట్ యార్డ్ నందు దడువాయిగా పనిచేయదలచిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి ఒక ప్రకటన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తాండూర్ నందు రైతు యొక్క సరుకును తూకం వేయుటకు నూతనముగా (09)మందికి దడువాయి (వేయింగ్ మెన్) లైసెన్సులు జారీ చేయుటకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అనుమతించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తాండూర్ నందు దడువాయిగా పనిచేయదలచిన వారు అక్టోబర్ 22 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవలసిన అభ్యర్థుల విద్యార్హత కనీస పదవ తరగతి పూర్తి చేసి ఉండాలని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు (35) సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత, మెడికల్ ఫిట్నెస్ తోపాటు వయసు నిర్ధారణ సర్టిఫికెట్లు జత చేయాలని ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిశీలన, అభ్యర్థుల ఎంపిక పూర్తిగా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థికి కలెక్టర్ నిర్ణయించిన ప్రకారముగా వారు చేసిన పనికి అనుగుణంగా డబ్బులు చెల్లించడం జరుగుతుందని, రైతు ఉత్పత్తి యందు మినహాయించి చెల్లించబడుతుందని తెలిపారు. వీరికి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి గాని ఏ ఇతర కార్యాలయం నుండి గాని వేతనము చెల్లించబడదని ఆయన తెలిపారు. ఇతర సమాచార నిమిత్తము వ్యవసాయ మార్కెట్ కమిటీ తాండూర్ లేదా జిల్లా మార్కెటింగ్ అధికారి, కార్యాలయంలో పనివేళల్లో ఫోన్ నెంబర్ 7330733618 ద్వారా సంప్రదించవచ్చు నని జిల్లా మార్కెటింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొడంగల్ బంద్‌ను జయప్రదం చేయండి

కేడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్



**కొడంగల్ అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపునకు నిరసనగా కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కోడంగల్ బంద్ కు పిలుపునిస్తున్నామని కేడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, రమేష్ బాబులు తెలిపారు, మంగళవారం కోడంగల్ లోని కన్వీనర్ లక్ష్మీనారాయణ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నిర్వహించే బంద్ కు ప్రజలు అందరూ సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, కోడంగల్ లోని మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు తరలించడం సరైంది కాదన్నారు, కోడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా చేస్తామని చెప్పడంతో కోడంగల్ ప్రజలు అభివృద్ధిపై అనేక ఆశలతో ఎదురు చూశారన్నారు, విద్యాలయాలను తరలిస్తున్నట్లు వస్తున్న వార్తలతో కొడంగల్ ప్రజలు నిరాశలో ఉన్నారన్నారు, కోడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం అనేక రంగాలలో అభివృద్ధి చెందుతుందని అనేక ఆశలతో ఎదురు చూశారన్నారు, విద్యాలయాలను తరలిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, కోడంగల్ అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాలయల తరలింపును వెనక్కి తీసుకోవాలన్నారు, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో వేంకట్ రామ్ రెడ్డి.మాసాని వేంకటయ్య.ఎస్ఎం గౌసన్.నవాజ్.సూర్య నాయక్.హరిప్.షకిర్.ముకీద్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్కోలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్లో డిసెంబర్ 17 18 తేదీలలో గ్లోబల్ కాంగ్రెస్





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** మాస్కోలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో డిసెంబర్ 17, 18వ తేదీలలో మీట్ గ్లోబల్ ఎంఐసీఈ కాంగ్రెస్ 2025 జరగనుంది.వరసగా మూడోసారి జరుగుతున్న ఈ ఈవెంట్‌కు రష్యా,బ్రిక్స్, గ్లోబల్ సౌత్ దేశాల నుంచి నిపుణులు,స్పీకర్స్ హాజరవుతున్నారు.ఈ కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం నెట్‌వర్క్, సహకారం పెంచుకోవడం,కొత్త ఆలోచనలు పంచుకోవడం, తాజా ట్రెండ్స్‌పై చర్చించడం.ఈ ఈవెంట్‌లో 15 పైగా ప్రత్యేక వ్యాపార సెషన్లు ఉంటాయి.ఓపెన్ డైవర్సిటీ ద్వారా ఐక్యత గ్లోబల్ గ్రోత్ కోసం కొత్త అవకాశాలు ఈ కాంగ్రెస్ ప్రధాన అంశం.ఈ ఈవెంట్‌లో మొదటి రోజు వ్యాపార సహకారాన్ని పెంపొందించడం, ఎంఐసీఈ ఇండస్ట్రీని ముందుకు తీసుకువెళ్ళే ఇంటర్ గవర్నమెంటల్ ప్రాజెక్టులపై దృష్టి, రెండో రోజు గ్లోబల్ ట్రెండ్స్, విశ్లేషణలు, డెస్టినేషన్ మార్కెటింగ్, ఇన్సెంటివ్ ట్రావెల్, వ్యాపార వ్యూహాలు, ఆధునిక సాంకేతికతలపై విస్తృత సెషన్లు కలవు. ఇండస్ట్రీ ట్రెండ్స్‌ను తెలుసుకోవాలనుకునే వారికి, ప్రొఫెషనల్ పరిధిని విస్తరించుకోవాలనుకునే వారికి ఈ కాంగ్రెస్ ఉపయోగకరంగా ఉంటుంది.

భారతదేశం, చైనా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, సీఐఎస్, రష్యాతో సహ విభిన్న ప్రాంతాల ప్రొఫెషనల్ ప్రేక్షకులతో నిమగ్నమవ్వడానికి ఒక వేదికగా ఇది పని చేస్తుంది. ఎక్స్‌పో జోన్‌లో 3200పైగా ప్రీ-షెడ్యూల్డ్ అపాయింట్‌మెం ట్‌లు జరుగుతుండటంతో హాజరైనవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్తమ ఎంఐసీఈ గమ్యస్థానాలకు ప్రాతినిధ్యం వహించే ఎగ్జిబిటర్లను కలిసే అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో విలువైన వ్యాపార లీడ్‌లను రూపొందించడానికి, కొత్త భాగస్వామ్యాలను నిర్మించడానికి ఈ కాంగ్రెస్ సహాయపడుతుంది. ఈ కాంగ్రెస్ గత ఏడాది బ్రిక్స్ ఎడిషన్ విజయాన్ని ఆధారంగా ఏర్పాటు చేస్తున్నారు. అప్పుడు బ్రెజిల్, భారత్, చైనా సహా 17 దేశాల నుంచి 1,300 పైగా ట్రేడ్ సందర్శకులు హాజరయ్యారు. మాస్కో టూరిజం వ్యూహంలో ఎంఐసీఈ ఇండస్ట్రీని ప్రాధాన్యతగా పేర్కొన్నందున నగరం ప్రస్తుత ఐదు మిలియన్ బిజినెస్ ట్రావెలర్ల సంఖ్యను 2030 నాటికి ఎనిమిది మిలియన్ వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి మాస్కో వార్షికంగా 52 మిలియన్ పర్యాటకులను ఆకర్షించనుంది. అందులో 15 శాతం (సుమారు 8 మిలియన్) వ్యాపార పర్యాటకులు ఉంటారు.

## బీసీ రిజర్వేషన్‌లపై బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దత్తు



సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14(ప్రజా జ్యోతి) :** బీసీ రిజర్వేషన్ లను అమలు చెయ్యాలని ప్రజలంతా కోరుతున్న సందర్భంలో బీసీ రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే ఇవ్వడం తగదని వెంటనే రిజర్వేషన్ లను కల్పించాలని కోరుతూ ఈ నెల 18 నాడు బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బంద్ లో సిపిఐ జిల్లా శ్రేణులన్నీ పాల్గొని జయప్రదం చెయ్యాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కోరారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లు అమలు చెయ్యాలని ప్రజలు రాష్ట్రాలు కోరుతుంటే బీజేపీ ప్రభుత్వం నిమ్మకనిరేతినట్లు వ్యవహారిస్తుందని అన్నారు,ఇప్పుడు బీజేపీ అసలు స్వరూపం బయటపడుతుందని అన్నారు. అగ్రవర్ణ కులాల వెనుకబడిన వారికీ ఏ రాష్ట్రం కానీ,ప్రజలు కానీ అడగలేదని,ఎక్కడా ధర్నాలు కానీ నిరసనలు జరగలేదని కానీ బీజేపీ ప్రభుత్వం 10 శాతం కూడా లేనివారికీ 10 శాతం రిజర్వేషన్ లు ఇచ్చి పార్లమెంట్‌లో అమోదింప చేసుకొని సుప్రీమ్ కోర్టు విధించిన 50 శాతం పరిమితి కూడా మించిపోయిందని,ఇది బీజేపీ కి అగ్రవర్ణాలకు ఇచ్చే సహకారమని కానీ బీసీ లు అడిగితే మాత్రం చెయ్యట్లేదని ఇప్పటికైనా బీజేపీ నాటకాలు మానేసి బీసీ బిల్లును పార్లమెంట్ లో అమోదించాలని లేకపోతే బీసీ లు బీజేపీ ని రానున్న ఎన్నికల్లో తిరస్కరిస్తారని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు అమలు అయ్యేంత వరకు సిపిఐ కార్యకర్తలు పోరాటాలకు నాయకత్వం వహించాలని కోరారు.

## మహిళల భద్రతకు అండగా షీ టీమ్

- బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన
- అత్యవసర పరిస్థితుల్లో 100, 181 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించండి
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు







**పరిగి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత కోసమే షీ టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. పూడూరు మండలం చేన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధి సోమన్గుర్తి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులతో పాటు షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు ఉన్నారు.

## కష్టపడ్డ వారికే పార్టీ పదవులు..

- అందరి ఆమోదంతో డి.సి.సి ఎన్నిక
- ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్




**పరిగి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని వాసవి బంక్వాట్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ జిల్లాస్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ తరపున ఇన్చార్జిగా సూరజ్ సింగ్ ఠాగూర్, టీపీసీసీ నుండి ఎస్టీ సెల్ నాయకులు బెల్లయ్య నాయక్ తోపాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ, వేణు గౌడ్, శత్రు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్ష పదవి గురించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అదేవిధంగా బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నిక ప్రక్రియ పకడ్బందీగా చేపడతామని అన్నారు. డి.సి.సి పదవి పార్టీ కార్యకర్తల అభిప్రాయాల సేకరించి అభ్యర్థుల బలాబలగలను పరిగణలోకి తీసుకొని చేపట్టడం జరుగుతుందని అన్నారు. పార్టీ బలోపేతానికి, పార్టీ విధేయులకే పార్టీ పగ్గాలు అప్పచెప్పడం ఉంటుందని స్పష్టం చేశారు.

## అస్తవ్యస్తంగా రాజధాని రహదారి


- కలగా మిగిలిన నాలుగు లైన్ల రోడ్డు
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ గౌడ్.



**తాండూరు అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :** అస్తవ్యస్తంగా మారిన రాజధాని రహదారిని బాగు చేయాలంటూ వికారాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రోడ్డు అస్తవ్యస్తంగా మారి అత్యవసర పరిస్థితిలో వెళ్లలేని పరిస్థితిలో మారిందని గుర్తు చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిత్యం తాండూర్ కు వస్తున్న కూడా ఆ రోడ్డు పరిస్థితులు కనిపించలేవా అంటూ ప్రశ్నించారు. తాండూరు బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అదరపు నిధులు విడుదల చేసిన విధంగానే తాండూర్ నుండి రాజధాని వెళ్లే రహదారిని బాగు చేయాలని కోరారు.

## గాంధీ మెడికల్ కాలేజ్ సీపీఆర్‌పై అవగాహన డెమో



**సికింద్రాబాద్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజ్‌లో సీపీఆర్ అవగాహనలో భాగంగా రెండవ రోజు ఏ హెచ్ ఎస్.విద్యార్థుల కోసం ప్రత్యక్ష ప్రాక్టికల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నెల్స్ బృందం, అనస్థీషియా విభాగం సంయుక్తంగా ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ చర్యలపై విద్యార్థులకు ప్రత్యక్ష ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు, తక్షణ స్పందన, ప్రాక్టికల్ అవగా హనపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్ మాదల, డా.జుబైర్, డా.జైనబ్, డా.ఫైసల్ తదితరులు పాల్గొన్నారు. గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ వాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించము అని తెలిపారు. భవిష్యత్‌లో ఆరోగ్య సేవల నిపుణుల్లో అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించడం, ప్రాక్టికల్ జ్ఞానాన్ని బలోపేతం చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి
జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల పట్టణం లో అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణం వివిధ వార్డులలో టియుఎఫ్ఐడిసి, జనరల్ ఫండ్ తో చేపట్టిన రోడ్లు డ్రైనేజీ పనులు వర్షాల వల్ల పనులు నిలిచిపోయాయి



అట్టి పనులు రేపటి నుండి యదావిధిగా ప్రారంభించాలి.ప్రజలకు అత్యవసరం ఉన్న చోట పనులు త్వరిత గతిన ప్రారంభించాలి.పలు సమస్యలు వివిధ కారణాలతో నిలిచిపోయిన కొన్ని పనులు వేరే వార్డులకు వార్డులో ఇతర ప్రాంతాలకు మార్చాలని అన్నారు. నాణ్యతతో పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పూర్తి అయిన పనులకు త్వరిత గతిన బిల్లులు చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్,డిఈ లు ఆనంద్ వరుణ్ ఏఈ లు శరన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి
కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ఐ కరాటే పోటీలు అండర్ 14,17, గర్ల్స్,బాయ్స్ పోటీలు గోదావరిఖని ఆర్ సి క్లబ్ లో నిర్వహించగా.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనముఖ్య అతిథులు ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్, ఎంఈఓ జింక మల్లేశం, పెద్దపెల్లి ఎస్జీఎఫ్ జిల్లా సెక్రెటరీ కె లక్ష్మణ్, కొమురోజు శ్రీనివాస్,పీఈటీలు సీనియర్ కరాటే మాస్టర్ లు పోటీలను ప్రారంభించారు.ఈ పోటీల్లో జగిత్యాలకు చెందిన పలువురు



విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమమైన ప్రదర్శన కనబరిచి పథకాలను సాధించడం జరిగింది.
అత్యుత్తమమైన ప్రదర్శన కనబరిచి పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను జగిత్యాల జిల్లా ఎస్జీఎఫ్ఐ సెక్రెటరీ చక్రధర్ రావు అభినందించారు, కరాటే కోచ్ లు యం.లింగయ్య, ఆరుముళ్ళ పవన్, శ్రీనివాస్, నరేష్, ఆకాష్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన నూతనంగా ఎన్నికైన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెట్ట మల్లికార్జున్, కార్యదర్శి కంటె అంజయ్య,ఫైనాన్స్ సెక్రటరీ వేల్పుల ప్రతాప్



అసోసియేట్ అధ్యక్షులు వైద్య బాలమురళి కృష్ణ,వైస్ ప్రెసిడెంట్ సీ. గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ మహిళ మంచికట్ల శారద, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓరుగంటి ప్రభాకర్ రావు,జాయింట్ సెక్రెటరీ గుండేటి రవీందర్, పబ్లిసిటీ సెక్రటరీ టీ. నరసింహ స్వామి,జిల్లా కౌన్సిలర్. విఠలయ్య,జిల్లా కౌన్సిలర్ చిన్న రాజయ్య,జిల్లా కౌన్సిలర్ గా సంగని చంద్ర శేఖర్, సిరిగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వలవేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 14 ప్రజా జ్యోతి
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల కు చెందిన ఓ రైతు తన వ్యవసాయ భూమిని మూడు ఎకరాలు కొలుచుటకు ఎమ్మార్వో ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నాడు స్థానిక సర్వేయర్ వేణు వ్యవసాయ పొలాన్ని కొలుస్తా అని బాధితునితో 30 వేల కు



ఒప్పందం చేసుకున్నాడు మొదటి విడత విడుదగా 10,000 తీసుకున్నాడు సర్వే పూర్తయిన తర్వాత మిగిలిన 20000 ఇవ్వాలని కోరగా,బాధితుడు ఏసీబీకి ముందస్తు సమాచారం అందించగా ఏసీబీ చెప్పిన సూచన మేరకు బాధితుడునుంచి 20000 తీసుకుంటుండగా ఏసీబీ వాళ్లు దాడి చేసి పట్టుకున్నారు

## జగిత్యాల జిల్లాలో జెడ్పి జిపిఎఫ్ దరఖాస్తులు స్వీకరించాలి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలో గత నెల రోజులుగా జిల్లా పరిషత్ లో ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్లు ఫైనల్ సెటిల్మెంట్స్ తదితర దరఖాస్తులను స్వీకరించడం లేదని వెంటనే సంబంధిత అధికారులు ఉపాధ్యాయుల దరఖాస్తులు తీసుకొని నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు కోరారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా జగిత్యాల జిల్లాలో దరఖాస్తులు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు ఫలితంగా జిల్లాలోని ఉపాధ్యాయులు తాము దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు విత్ డ్రా చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.



## భక్తుల మనోభావాలను గుర్తించినందుకు ధన్యవాదాలు

### సిరిసిల్ల పట్టణ భాజపా అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి )
వేములవాడ రాజన్న ఆలయం యొక్క అభివృద్ధిలో భాగంగా దర్శనాలను భక్తులకు నిలిపివేస్తూ ఏకాంత సేవలు చేస్తూ అర్జిత సేవలు మరియు భక్తులు రాజన్న దర్శించుకునేదంతా భీమన్న ఆలయంలోకి మార్చడం అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ చేసిన ఆందోళనను మరియు పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ యొక్క సూచనలను తీసుకొని హిందువుల మనోభావాలను దెబ్బ తినకుండా అదే రకంగా భక్తుల యొక్క నమ్మకాలను వమ్ము చేయకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ అదే రకంగా అర్జిత సేవలను కూడా ఏర్పాటు చేస్తూ ఏదైతే రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేం ఆహ్వానిస్తున్నామని తెలిపారు భారతీయ జనతా పార్టీ హిందువుల మనోభావాలను భక్తుల నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదన్నారు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుందని అందులో భాగంగా భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని తెలిపారు భీమన్న ఆలయంలో అర్జిత సేవలను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని మా యొక్క ఆందోళనను పార్లమెంటు సభ్యులు సూచనలు తీసుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం అని అన్నారు భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తున్నదని ఎల్లవేళలా హిందువుల భక్తుల మనోభావాలను కాపాడే భారతీయ జనతా పార్టీ ఏకైక లక్ష్యంగా ముందుకు పోతున్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో మాన్య రాంప్రసాద్, మోర రవి, సూరం వినయ్, దూడం సురేష్, దేవేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, సిద్ధి రాజు, వైశాలి వేముల సురేష్, మురళి, గాలి శ్రీనివాస్, శ్రీధర్, శేఖర్,రామారావు తదితరులు పాల్గొన్నారు.




## ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీకి ఎంపికైన దాసోహం ఆరాధ్య...

### అభినందించిన సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ శౌరెడ్డి ..

సుల్తానాబాద్, అక్టోబర్14( ప్రజా జ్యోతి)

ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ పోటీలలో ఎంపికైన సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దాసోహం ఆరాధ్య. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 11న జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 చదరంగ పోటీలలో జిల్లాలోని పలు మండలాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అండర్ 14 విభాగంలో ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ పొంది, ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనందుకు విద్యార్థిని ఆరాధ్య ను పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఫాదర్ శౌరెడ్డి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని, చదరంగం క్రీడతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, పట్టుదల పెరిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్తారని అన్నారు.



## డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### ద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14( ప్రజాజ్యోతి)

యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ, వైద్య, తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో, బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, విద్యాధికారులు కలిసి రోడ్ల పక్కన పాఠశాలలు, పాన్ షాపుల్లో తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలని ఉపాధ్యాయులు , తల్లిదండ్రులకు సూచించారు. అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామాలపై ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు.కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల కేసులను వివరించారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం నశా ముక్త్ భారత్ అభియాన్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీడబ్ల్యుఓ సరస్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పారమిత లో స్కౌట్స్,గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలు

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)
స్థానిక నగరంలో ని మంకమ్మ తోట పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచ ర్ వేడుకలనుపాఠశాలప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ , భాలాజీ, కవిత లు స్కౌట్, గైడ్స్ లకు స్కార్ఫ్, బ్యాడ్జ్లను ప్రధానం చేశారు.
ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ కవిత,



సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోని యువతకు, ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల, అక్టోబర్ 14,ప్రజాజ్యోతి
శాంతి భద్రతల సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ,షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు



ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉ ండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫొటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుంది అని అన్నారు.

## ఆధ్యాత్మిక కుటుంబం వారిచే అన్నప్రసాద వితరణ

జగిత్యాల టౌన్,అక్టోబర్14, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో ఆధ్యాత్మిక కుటుంబం వారిచే వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా పట్టణములో అమ్మవారి




ప్రసాదంగా అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంను ముఖ్య అతిథి పట్టణ ఆర్య వైశ్య అధ్యక్షులు ఊటూరి నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. మంగళవారం రోజు అన్న ప్రసాద వితరణ కు కామారెడ్డి కి చెందిన కాముని మనివిత సహాయ సహకారాలు అందించగా కార్యక్రమం విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘము కార్యదర్శి బొడ్ల రాజు కోశాధికారి పెద్ది శ్రీనివాస్, ఆధ్యాత్మిక కుటుంభం సభ్యులు సుర శ్రీనివాస్, యంసాని సంతోష్, యంసాని శ్రీనివాస్, బాశెట్టి ప్రభాకర్, ఏలిమిల్ల సాగర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో రాజన్న సిరిసిల్ల ప్రథమ బహుమతి

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17 లో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ప్రథమ స్థానం నిలిచిన రాజన్న సిరిసిల్ల జిల్లా జట్టుల్లో బొప్పాపూర్ పాఠశాలకు చెందిన డి శృతిక బి అశ్లేష



అత్యంత ఆట తీరు కనపరచినందుకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ అక్బర్ తెలిపారు .వీరు ఈనెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయిలో టీములో ఆడేందుకు స్థానం సంపాదించినందుకు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి , శ్రీనివాస్ శర్మ ,సదానందం, రమేష్ ,బాలయ్య ,భరత్ ,మనోహర్ రావు ,భాస్కర్ రెడ్డి ,భాస్కర్ ,సంధ్యారాణి, ఉ మామహేశ్వరి, మంజుల ,విజయ ,సిఆర్పి చంద్రయ్య విద్యార్థిని విద్యార్థులు వారిని అభినందించారు.

## గూడూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ముస్తాబాద్ అక్టోబర్ 14( ప్రజా జ్యోతి )
గూడూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును. మంగళవారం రోజున పంపిణీ చేశారు
గ్రామ శాఖ అధ్యక్షుడు చాకలి బాబు. బొమ్మన అంజన్ రావు,కి 21 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు, మాజీ సర్పంచ్ ఎదులూరి కిషన్, బుర్ర సంతోష్, అంజయ్య,అశోక్,వసంత్ సిద్దుల, రవి, రాజయ్య,హరీష్ బాబు, బాలకిషన్, పంపిణీ చేశారు



# కౌమార పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ళ సుధారాణి**

**కౌమార పిల్లలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ**

సత్తుపల్లి అక్టోబర్14(ప్రజా జ్యోతి)
కౌమార ఆడపిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి అన్నారు. మంగళవారం ఆమె సత్తుపల్లి మండలంలోని తుంబూరు ప్రభుత్వ పాఠశాలలో 60 మంది కౌమార



ఆడపిల్లలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల్లో యుక్త వయసు వచ్చిన తర్వాత శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయని,ఆ మార్పులకు తగ్గట్టుగానే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాల్సి ఉంటుందని సూచించారు. పురాతన పద్ధతుల్లో మాదిరిగా పాత వస్త్రాలను వాడితే లేనిపోని వ్యాధులు వస్తాయని, అటువంటి వాటికి బదులుగా ప్యాడ్స్ వాడాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా కౌమార పిల్లలకు శానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అంతర్గతంగా ఏవైనా మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. రుతుస్రావం మొదలైన పిల్లల్లో రక్తహీనత ఉంటుందని,దానిని అధిగమించడానికి పండ్లు, పౌష్టికాహారం తీసుకోవాలని పేర్కొన్నారు. రుతుస్రావం మొదలైనప్పుడు కడుపులో నొప్పి,లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు కచ్చితంగా వైద్యులను సంప్రదించాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో స్టార్ ఫ్రూట్ మొక్కను నాటారు.

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆత్మహత్యయత్నం

**-ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు**

**-మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు రిఫర్**

ఇల్లందు, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:
మండలంలోని ముత్తారపు కట్ట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. అది గమనించిన స్థానికులు ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. అంతకుముందు ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను విధుల్లో ఉ ండగా పోస్టల్ ఇన్స్పెక్టర్ యాకయ్య, ఎంవో అబ్దుల్ తన ఆఫీసుకు



వచ్చి ఫోన్ చేశారని, ఆఫీసుకు వస్తానని చెప్పిన కొద్దిసేపటికి తనకు కడుపులో విపరీతమైన నొప్పి వచ్చిందన్నారు. అనుకోకుండా పీరియడ్స్ రావడం వల్ల, తన ఫ్రెండ్ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పానన్నారు. తన అనారోగ్య సమస్యను పట్టించుకోకుండా తప్పకుండా రావాల్సిందేనని ఇబ్బందులకు గురిచేసారని కన్నీటి పర్యంతమవుతూ ఆరోపించింది. అధికారుల ఇబ్బందులను భరించలేక తాను ఆత్మహత్య చేసుకుందామని ఎలుకల మందు తాగినట్లుగా ఆరోపించారు. తనకు కొన్ని ఆరోగ్య సమస్యలు ఉ న్నాయని, ఆ విషయం వారికి కూడా తెలుసని తెలిపారు. అయినప్పటికీ ఈ విధంగా తనను ఇబ్బందులకు గురి చేయడం బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

చర్యల నుండి తప్పించుకునేందుకే ఆత్మహత్యాయత్నం?
బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మౌనిక విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారనే భయంతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉంటుందని పోస్టల్ ఇన్స్పెక్టర్ యాకయ్య, ఎంఓ అబ్దుల్ అనుమానం వ్యక్తం చేశారు. మౌనిక విధుల్లో చేరినప్పటి నుండే సరిగ్గా పనిచేయడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. గ్రామస్తులు నుండి కూడా అనేక ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇన్స్పెక్షన్ జరుగుతుందని, అందులో భాగంగా ఆమె బ్రాంచ్ కి మంగళవారం వెళ్ళామన్నారు. అయితే మౌనిక అక్కడ లేకపోవడంతో ఫోన్ చేయగా వస్తానని చెప్పి ఎంతకీ రాలేదని ప్రశ్నించినట్లు తెలిపారు. మరోసారి ఫోన్ చేయగా లిఫ్ట్ చేసిందని, తనకు ఆరోగ్య సమస్య ఉందని తెలిపిందన్నారు. ముందే ఆ విషయం చెప్తే తాము వెళ్లిపోయే వాళ్ళం కదా అని చెప్పామే తప్ప, ఆమెను ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు.

## పోరాటం ద్వారానే విద్యా సమస్యల పరిష్కారం. పిడిఎస్ యు.

గుండాల. ప్రజా జ్యోతి 14.
పోరాటాల ద్వారానే విద్యా సమస్యలు పరిష్కరించబడతాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ కార్యదర్శి వెంకటేష్ అన్నారు మంగళవారం గుండాల మండల



మహాసభను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభలో విద్యార్థుల సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించడం జరిగిందన్నారు గత మహాసభ నుండి నేటి వరకు చేసినటువంటి కార్యక్రమాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వారన్నారు ఈ మహాసభలో గుండాల మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు మండల అధ్యక్షులుగా ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ తో పాటు 11 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు

# మహిళ,శిశు సంక్షేమమే లక్ష్యంగా ఐసిడిఎస్ సిబ్బంది పని చేయాలి.

**ఐసిడిఎస్ ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయ్.**

కల్లూరు అక్టోబర్14(ప్రజా జ్యోతి)
మహిళా,శిశు సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ఐసిడిఎస్ సిబ్బంది పనిచేయాలని వరంగల్ రీజియన్ ఆర్.జె.డి ఝాన్సీ లక్ష్మీబాయ్ అన్నారు. కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు అందిస్తూ,ఆరోగ్య శాఖ సహకారంతో,వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రూపొందించిన సిలబస్ తో చిన్నారులకు విద్యాబోధన నిర్వహిస్తున్నామన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలంటే ఎక్కువ ఖర్చు అవుతుందనుకుంటారని, పట్టించాలన్నారు. బిడ్డకు 6 నెలలు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వాలని, 6 నెలలు నిండిన తరువాత 2 సంవత్సరాలు పూర్తయ్యే వరకు తల్లిపాలతో పాటు, అదనపు ఆహారం అందించాలన్నారు. గృహ సందర్శన ల ద్వారా అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులకు పోషకాహారం,వ్యాధి నిరోధక






మున్సిపాలిటీ ఆవరణలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయ్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతిలో సేవలు అందించడానికి నూతన విధానం తీసుకొచ్చా మన్నారు.గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు పోషకాహార లోపం సమస్యలు లేకుండా ఉండాలన్నారు. గర్భిణీ గా గుర్తించిన వెంటనే అంగనవాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకొని, టీచర్లు ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారం తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం ఇంటి వద్ద తయారు చేసుకోవచ్చని,టీచర్లు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన ఆహార పదార్థాలు తయారు చేసుకునే విధానం వివరించారు. జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకున్నట్లయితే రక్తహీనత సమస్యలు లేకుండా ,సుఖ ప్రసవం అవుతారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అవ్వాలని సూచించారు. డాక్టర్ వినీత్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు టీకాలు తదితర విషయాలపై అవగాహన కల్పించడం చాలా అభినందనీయమని అన్నారు. అనంతరం సంస్కృతి,సాంప్రదాయ పద్ధతులు పాటిస్తూ చీర,సారే,పూలు,పండ్లు, గాజులు, పసుపు, కుంకుమతో గర్భిణీలకు ఒడి నింపి సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ నిర్మల జ్యోతి, ఏ సి డి పి ఓ రత్తమ్మ, సూపర్వైజర్లు సుజాత,భవాని, వెంకటమ్మ గర్భిణీలు,బాలింతలు,తల్లులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు...

**వ్యాధికి వైద్యం లేదు ముందస్తు నివారణ చర్యలు కీలకం " డాక్టర్ మమత"..**

కల్లూరు అక్టోబర్ 14 ప్రజా జ్యోతి
నేడు కల్లూరు మండలంలో అన్ని గ్రామాలలో జిల్లా పశు వైద్యం మరియు పశు వర్ధక శాఖ అధికారి ఆధ్వర్యంలో పాడి రైతులకు గాలికుంటు వ్యాధి పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు మరియు పశువులకు గాలికుంటు టీకాలు ప్రారంభం, పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం అక్టోబర్ 15 తేదీ నుండి నవంబర్ 10వ తేదీ వరకు 23 రోజులు కల్లూరు మండలం వ్యాప్తంగా మూడు నెలల పై పడిన దూడలు మరియు గేదలు ఆవులకు గాలికుంటు వ్యాక్సినేషన్ జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ కె. మమత తెలిపారు. కల్లూరు మండలంలో దాదాపు 19, 600 పశు వులకు ఉచితంగా తమ సిబ్బంది సహాయంతో వ్యాక్సినేషన్ నిర్వహిస్తామని అన్నారు. ముఖ్యంగా రైతులు సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువుల లో గాలికుంటు (ఎఫ్ ఎం డి) వ్యాధి నివారణకు చికిత్స లేదు ముందస్తుగా నివారణ చర్యలే కీలకమని వ్యాధికి వైరస్ కారణమని కలుషితమైన గాలి, మేత, నీరు ద్వారా సంక్రమించి పశువుల లక్షణాలు అతి జ్వరం, నోటి నుండి సొంగ, నాలుకపై



దవడల లోపల చిగురు వాపులు దుర్వాసనతో ముక్కులో చీముడు పశువుల గిట్టల నడుమ పుండ్లు వంటి లక్షణాలు కనబడతాయి అని తద్వారా పశువులు పాల దిగుబడి తగ్గడంతో పాటు మేత తీసుకోకపోవడం నీరసించి నడవడం లేకపోవడం వలన పశువుల ఆరోగ్యం మందగిస్తుందని ఈ వ్యాధికి వైద్యం అనేది లేదు నివారణ కీలకమని సంవత్సరంలో రెండుసార్లు వైరస్ భారీ నుండి పశువులను రైతులు సకాలంలో సహకరించి ముందస్తుగా పశువు ఉన్న ప్రతి రైతు గాలికుంటు ఉచిత టీకా (వ్యాక్సినేషన్) చేయించాలని కోరారు.

# హామీ ఇచ్చిన ఆరు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో తక్షణమే అమలు చేయాలి...

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు.**

కల్లూరు అక్టోబర్ 14 ప్రజా జ్యోతి
కల్లూరు పట్టణంలో తన్నీరు కృష్ణార్జున అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర



ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయి లో అమలు చేయాలని జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ప్రతి మహిళకు 2500/- రూ ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని,అదేవిధంగా ఇల్లు లేని భూమిలేని పేదలందరికీ భూమి ఇల్లు పూర్తిస్థాయిలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనయని వ్యవసాయ కార్మికుల పట్ల వివక్ష చూపిస్తూ పెట్టుబడిదారులకు మాత్రం కోట్లాది రూపాయలు రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు. దేశంలో పేదరికం తగ్గిందనేది అబద్ధమని పేదరికం పెరిగిందని దీనికి ప్రధాన కారణం కేంద్ర%శీ% లో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లనేనని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నదని దీనివల్ల ఉపాధి కూలీలు కూలీ లేక సరైన పనులు లేక వలసలు పోతున్నారని కావున ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి పేదలకు అండగా ఉండాలని ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిస్తే సహించేది లేదని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉపాధి పథకాన్ని 200 రోజులు పని దినాలుగా పెంచాలని రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని నిరుపేదలకు భూమి పంచాలని మహిళలకు వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఉపాధి పథకం అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి ,వ్యవసాయ కార్య సంఘం మండల కార్యదర్శులు పులి కృష్ణయ్య, గాయం తిరుపతిరావు, కువారపు లక్ష్మణరావు, చల్లా నాగేశ్వరరావు, అల్లి రాజేష్, చెమట విశ్వనాథం, రాజనేని మంగమ్మ ,ఎస్కే నన్నేసాహెబ్, పిల్లి నాగమణి, ఎలగ%శీ% రాములు , కంచపోగు జమలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## కేదార్నాథ్ ఆలయంలో దండు సారయ్య ప్రత్యేక పూజలు

ఇల్లందు, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:
ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్నాథ్ ఆలయంలో మంగళవారం పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ, 13వ వార్డుకు చెందిన శివశక్తి దండు సారయ్య ( సారిక చౌదరి) ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాస్తవానికి శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) వ్యయప్రయాసాలకు ఓర్చి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్నాథ్ శివుని ఆలయం వద్దకు వెళ్లి పూజలు నిర్వహించడం జరిగింది. ఇల్లందు ప్రజలపై పరమశివుని దీవెనలు ఎల్లప్పుడూ ఉ ండాలని ఆకాంక్షించారు. గత కొన్ని రోజుల నుండి 11 మంది సభ్యులుగా వెళ్లి ఆ ప్రాంతంలోనే ఉంటూ ఇల్లందు పట్టణ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ శివుడిని మొక్కుకున్నారు.



# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క**

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 14 ప్రజా జ్యోతి
బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క వివిధ శాఖల అధికారులను ఆదేశించారు , మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల




అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని కోరారు, ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల



యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శ్రీలత , జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫార్మర్ నెపంతో బిజెపి కార్యకర్త హత్య

చర్ల, అక్టోబర్ 14:((ప్రజా జ్యోతి ):
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా లో సోమవారం రాత్రి ఇల్మిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజల్కంకేర్ గ్రామానికి చెందిన సత్యం పునేమ్ అనే వ్యక్తిని మావోయిస్టులు తాడుతో గొంతు కోసి చంపారని ఇల్మిడి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందింది. నివేదిక ఆధారంగా ఇల్మిడి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.మద్దేడ్ ఏరియా కమిటీకి చెందిన నక్సలైట్లు బిజెపి కార్యకర్త పూనమ్ సత్యంను హత్య చేశారు. ఈ సంఘటనకు నక్సలైట్లు బాధ్యత వహించారు. సమాచారం ప్రకారం మండల బిజెపి కార్యకర్తగా చురుకుగా పనిచేసిన పూనమ్ సత్యంను ఇన్ఫార్మర్ అనే



ఆరోపణలపై నక్సలైట్లు హత్య చేశారు. హత్యకు గల కారణాలను వివరిస్తూ పోలీసులు సంఘటనా స్థలంలో ఒక కరపత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. "అతన్ని చాలా కాలంగా లక్ష్యంగా చేసుకుని పదే పదే కౌన్సెలింగ్ ఇచ్చారు, కానీ అతను వినడానికి నిరాకరించాడు" అని నక్సలైట్లు రాశారు. ఈ కరపత్రంలో, మద్దేడ్ ఏరియా కమిటీ హత్యకు బాధ్యత వహించిందని దానిని "ప్రజా చర్య"గా అభివర్ణించింది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు భద్రతా దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. మృతుడు పూనమ్ సత్యం మండల్ బిజెపి యూనిట్లో చురుకుగా ఉ ండేవాడు గత కొన్ని నెలలుగా పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

చర్ల, అక్టోబర్ 14:((ప్రజా జ్యోతి ):
తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన యు బీజాపూర్ జిల్లా ఉసూర్ పోలీస్ స్టేషన్ తాడ్పాలా గ్రామంలో మంగళవారం భద్రతా బలగాలు మావోయిస్టులు దాచిపెట్టిన భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కోబ్రా 206, సి ఆర్ పీ ఎఫ్ 229, 153 196ల సంయుక్త బృందం తడ్పాలా బేస్ క్యాంప్ నుండి కె జి హెచ్ ఫుట్హిల్స్ ప్రాంతంలో ఒక శోధన ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ లో మధ్యాహ్నం 3 గంటలకు మావోయిస్టులు దాచిపెట్టిన భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు బి జి ఎల్ తయారీకి సంబంధించిన సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నారు. భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు 51 లైవ్ బి జి ఎల్ ముక్కలు, 100 కట్టల హెచ్ టి అల్యూమినియం వైర్, 50 స్టీల్ పైపు ముక్కలు బి జి ఎల్ తయారీ కోసం, పెద్ద మొత్తంలో విద్యుత్ వైర్, 20 ఇనుప షీట్ ముక్కలు (బి జి ఎల్ తయారీ కోసం) , 40 ఇనుప ప్లేట్ ముక్కలు (బి జి ఎల్ తయారీ కోసం) వాటిని



స్వాధీనం చేసుకున్నారు. శోధన ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకునే లక్ష్యంతో మావోయిస్టులు అమర్చిన 05 ప్రెషర్ ఐ ఈ డి లను స్వాధీనం చేసుకున్నారు వాటిని బి డి బృందం సహాయంతో సురక్షితంగా నిర్వీర్యం చేసారు .ఈ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలు మావోయిస్టుల ప్రధాన కుట్రను భగ్నం చేశాయి. భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు బి జి ఎల్ తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకోవడం మావోయిస్టులు భద్రతా దళాలకు తీవ్ర నష్టం కలిగించాలని ప్లాన్ చేస్తున్నారని భద్రతా దళాల అప్రమత్తత కారణంగా మావోయిస్టుల ప్రణాళికలు విఫలమయ్యాయి అని ఈ ప్రాంతంలో నిరంతర పెట్రోలింగ్ శోధన కార్యకలాపాలు జరుగుతున్నాయి అని అధికారులు తెలియచేసారు .

## ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులకు సమానం

### వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య

రాయపర్తి అక్టోబర్ 14 ప్రజా జ్యోతి
ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానంగా పనిచేస్తుందని వర్ధన్న పేట ఏసిపి అంబటి నరసయ్య అన్నారు. మంగళవారం





రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి సిసి కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు, అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు. దోపిడీ దొంగల నుండి గ్రామాన్ని రక్షించటానికి, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి, సీసీ కెమెరాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడతాయని గ్రామంలో ఎలాంటి నేరాలు-ఘోరాలు జరిగిన వెంటనే గుర్తించి నేరస్తులకు శిక్షపడేలా చేయడంలో ముఖ్య భూమిక సీసీ కెమెరాలు పోషిస్థాయిని అన్నారు..గ్రామంలో ప్రతి ఒక్కరు విరాళాలు ఇచ్చి సీసీ కెమెరాలు కొనుగోలుకు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని మిగతా గ్రామాలు కూడా మైలారం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, ఎస్సై ముత్యం రాజేందర్ పోలీసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

పేర్కొంది. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రభాకర్ రావు సిట్ అధికారులు కోరిన సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేస్తూ, దర్యాప్తు పక్రియలో సహకరించడం ప్రతి నిందితుడి బాధ్యత. సిట్ అడిగిన వివరాలు ఇవ్వకపోవడం చట్టవిరుద్ధం, అని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా ప్రభాకర్ రావు తన క్లౌడ్ డేటా, అలాగే యాపిల్ క్లౌడ్‌లో ఉ



న్న సమాచారం మొత్తం సిట్‌కు అందించాలన్నది కోర్టు స్పష్టం చేసింది. అదేవిధంగా, ఆన్‌లైన్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు కూడా సిట్ అధికారులు పొందేలా చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, ఆ సమాచారం సేకరణ సమయంలో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా హాజరై ఉండాలని కూడా కోర్టు సూచించింది. ఇది దర్యాప్తు పారదర్శకతను నిర్ధారించడమేనని పేర్కొంది. తద్వారా, సిట్ అధికారులు ఫోరెన్సిక్ బృందం సమక్షంలో డిజిటల్ ఆధారాలను సేకరించి దర్యాప్తును కొనసాగించవచ్చు. ప్రభాకర్ రావు లేదా ఇతర నిందితులు ఆ సమాచారాన్ని చెరిపేందుకు లేదా మార్చేందుకు యత్నించినట్లు తేలితే, ఆ అంశంపై తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ తీర్పు సిట్ దర్యాప్తుకు మరింత బలం చేకూర్చనుంది. డిజిటల్ ఆధారాలు సేకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు, ఈ కేసులో కొత్త మలుపు తిప్పే అవకాశముందని న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ప్రభాకర్ రావు సిట్ ఆదేశాలను పాటించి వివరాలు సమర్పిస్తారా లేదా అనే అంశం, రాబోయే రోజుల్లో ఈ కేసు దిశను నిర్ణయించనుంది.

### తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు

రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలిచ్చింది. తప్పిపోయిన పిల్లల కేసులను పర్యవేక్షించ దానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకోసం ఒక పోర్టల్ రూపొందించి... దానిలో అన్ని వివరాలు పొందుపరచాలని ఆదేశించింది. పోర్టల్‌లో అదృశ్యమైన పిల్లల గురించి ఫిర్యాదు అందిన వెంటనే నోడల్ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. పోర్టల్‌లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా పిల్లలను కిడ్నాప్ చేసే నేరస్థులపై కేసులు నమోదు చేసి..తగిన చర్యలు తీసుకోవచ్చని సూచించింది.

## కదులుతున్న బస్సులో మంటలు

మొదటిపేజీ తరువాయి..

బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. "ప్రయాణికుల బస్సు మధ్యాహ్నం 3 గంటల సమయంలో జైసల్మీర్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. వారిలో చాలా మంది జోధ్‌పూర్‌కు వెళ్తున్నవారు ఉన్నారు. థైయత్ గ్రామం సమీపంలోని ఆర్మీ వార్ మ్యూజియం దాటి దాదాపు 20 కి.మీ దూరం వెళ్లన తరువాత, అకస్మాత్తుగా బస్సు వెనుక భాగం నుంచి పొగ రావడం ప్రారంభమైంది.



తరువాత కొద్ది క్షణాల్లోనే వాహనం మొత్తం మంటలు వ్యాపించాయి. దీనితో అందులోని ప్రయాణికులు చాలా మంది కాలిపోయారు. అయితే మంటలు ఎలా వ్యాపించాయో ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్మీ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఓ గంట పాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు" అని పోలీసులు తెలిపారు. మరోవైపు 'రోడ్డుపై పెద్ద ఎత్తున పొగ ఎగసిపడడం చూసి, అక్కడకు వెళ్లాను. తక్షణమే బాధితులను అక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేశాను. ఇది జరిగిన సుమారు 50 నిమిషాల తర్వాత పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చారు' అని ప్రత్యక్ష సాక్షి మహేంద్ర సింగ్ తెలిపారు. జైసల్మీర్ బస్సు ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, బాధితులకు సాధ్యమైనంత సహాయం చేయాలని ఆదేశించారు. మరోవైపు ఈ దుర్ఘటనపై మాజీ సీఎం అశోక్ గహ్లోత్, డిప్యూటీ సీఎం దియా కుమారి, సచిన్ పైలెట్ సహా పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు. "బస్సు అగ్నిప్రమాదానికి గురించి చాలా బాధాకరమైన వార్తలు వచ్చాయి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని సచిన్ పైలెట్ అన్నారు. అయితే ప్రమాద సమయంలో బస్సులో ఎంత మంది ఉన్నారు? ఎవరికి ఏమైంది? అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది.

## హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య


మొదటిపేజీ తరువాయి..

తాజాగా మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏఎస్సై సందీప్‌కుమార్ రోహ్‌తక్ సైబర్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్‌పై ఉన్న ఓ అవినీతి కేసును ఆయన దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పూరన్ కుమార్‌పై తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేశారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు రాశారు. పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించింది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఓ ఏఎస్సై ఆత్మహత్య చేసుకోవడం, అందుకు పూరన్ కారణమంటూ పేర్కొనడం కలకలం రేపుతోంది.

## 20,000 ఫేక్ ఓట్లు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయని ఆరోపించారు. ఇందులో 15,000 ఓట్లు చిరునామాలు లేకుండా నమోదు అయ్యాయి. సుమారు 400 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌కు 50 ఫేక్ ఓట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి, లోయర్ లెవల్ చిన్న ఇంట్లో 100కి పైగా ఓట్లు ఉన్నాయన్నారు. 12,000 అన్‌వాలిడ్ ఓట్లు డిలీట్ అయినప్పటికీ, మళ్లీ 20వేల ఓట్లు పెరిగినట్లుగా చూపిస్తున్నారని అన్ని ఓట్లు ఎక్కడ నుంచి వచ్చాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్ కమిషన్‌కు అప్పీల్ చేసి, పూర్తి విచారణ చేపట్టాలని, అవినీతి అధికారులపై చర్యలు




అధికారులతో కలిసి ఫేక్ ఓట్లు యాడ్ చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు జూబ్లీహిల్స్‌లోకి వచ్చి, ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో చేసిన ఓట్ చోరీ ఆరోపణలు స్థానిక స్థాయిలో ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. ఒకే వ్యక్తికి 2-3 ఓటర్ ఐడీ లు ఉన్నాయి. పేర్లలో స్పెల్లింగ్ మార్పులతో మల్టిపుల్ ఎంట్రీలు. ఒకే ఇంటి చిరునామాపై 150-200 ఓట్లు నమోదు. ఒక తీసుకోవాలని, కాంప్రమైజ్డ్ ఫీల్డ్ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరారు. "ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ నిర్వహించాలి " అని డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. జూబ్లీహిల్స్‌లో కొత్త ఎన్‌రోల్‌మెంట్స్ జరగలేదు. ఆరోపించిన ఓటర్లు గత ఎలక్షన్ రోల్స్‌లోనే ఉన్నారు" అని సీఎఈ ప్రకటించింది. బీఆర్ఎస్ ఆరోపణలపై పూర్తి విచారణ జరుగుతుందని, కానీ ఫేక్ ఓట్లు లేవని స్పష్టం చేసింది.

## మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఈ సంవత్సరం ఏప్రిల్ 21న హైకోర్టు సూచించినట్లుగానే నియామకాల కోసం మళ్లీ తాజాగా తెలుగు, ఆంగ్ల భాషల్లో పరీక్ష నిర్వహించాలని తెలిపింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ జె.కె మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువరించింది.023 ఆగస్టు 1న నిర్వహించిన పరీక్షను ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడంపై కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం బోర్డు వైఖరిని తప్పుబట్టింది. దీంతో ఆ పరీక్ష రద్దు చేసి మళ్లీ తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహించాలని 2024 ఏప్రిల్ 4న ఆదేశించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ బోర్డు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది.డివిజన్ బెంచ్ కూడా ఆ తీర్పును సమర్థిస్తూ 2025 ఏప్రిల్ 21న ఉత్తర్వులు జారీ చేసింది. నోటిఫికేషన్ నెం.07/2023ను ఉల్లంఘించకుండా సాధ్యమైనంత త్వరగా మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్దేశించింది. ఆ రెండు తీర్పులను సవాల్ చేస్తూ బోర్డు ఈ ఏడాది జులై 26న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సోమవారం బోర్డు తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. ఈ నియామక పరీక్షలో అర్హత సాధించని అభ్యర్థులు ఫలితాలు వెల్లడించిన తర్వాత నోటిఫికేషన్‌ను సవాల్ చేశారని, అందువల్ల పరీక్ష వాదనలను పరిగణనలోకి తీసుకోరాదని కోరారు. 88 ఖాళీల ఉండగా, 5000 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని, ఆ ఫలితాలు ఇప్పటికే వెల్లడయ్యాయని, మళ్లీ పరీక్ష నిర్వహిస్తే అర్హత సాధించిన అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని కోర్టు దృష్టికి తెచ్చారు.ఈ పరీక్ష రాసిన వారిలో కేవలం 9 మంది అభ్యర్థులు మాత్రమే కోర్టుకు వెళ్లారని, వారికి మాత్రమే రెండు భాషల్లో పరీక్ష నిర్వహిస్తామని, అందుకు అనుమతించాలని కోరారు. ఈ వాదనలతో జస్టిస్ జె.కె మహేశ్వరి విభేదించారు. 'నియామక ప్రకటనలోని అంశాలను ఉల్లంఘించారు. ఆ వాదనలు చెల్లుబాటు కావ'ని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కొట్టేశారు. మళ్లీ పరీక్ష నిర్వహించేందుకు అయ్యే ఖర్చులన్నీ తప్పు చేసిన అధికారి నుంచి రాబట్టాల్సి ఉంటుందని ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఏడి



కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది

హైదరాబాద్,అక్టోబరు 14(ప్రజాజ్యోతి):
బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. తామంతా రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో నోటికాడ బుక్క ఎత్తిపోయిందన్నారు. ఇది తమను ఎంతగానో ఆందోళనకు గురిచేసిందన్నారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదండరాం అని



ప్రశంసించారు. తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. అఖిల పక్షాన్ని రాష్ట్రపతి, ప్రధానిని కల్పించాలని కోరారు. రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే.. వారి ఇళ్ల ముందు ధర్నా చేపట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

## రిజర్వేషన్లు బీసీల హక్కు

### తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం

హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి): రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతోకాలంగా వారు రాజకీయంగా అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు. మానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది.

## నీటిపారుదల శాఖలో కుదుపు

మొదటిపేజీ తరువాయి..

ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేతస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు వేయడం గమనార్హం. వీరంతా ఒకేచోట తిష్టవేసి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో వీరిని బదిలీలతో సమస్యకు చెక్ పెట్టాలని చూస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967